స్థాపకులు : నెల్లూరు వెంకట్రామకాటయ్యగారు

ప్రస్తుత : నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

సంపుటి : 76 సంచిక :42 21.10.2005 శుక్రవారం 12పేజీలు వెలపత్రి: రూ.3.00

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగెదర్లు మరియు కార్పొరేట్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బాంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్ & నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలుకే

మీ డి.ఆర్. ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines


టీఆర్ఎస్‌లో తిరుగుబాటు

ఆశలు, ఆలోచనల పునాదుల మీద పుట్టే పార్టీలు పది కాలాల పాటు ప్రజలలో పటిష్టంగా వుండగలుగుతాయి. ఆవేశాలు, అధికారంపై అత్యాస పుట్టే పార్టీలు పేక మేడల వలె ఏదో ఒకరోజు కుప్పకూలక తప్పదు. తెలంగాణా రాష్ట్ర సమితిలో ఇపుడు జరుగుతున్న గొడవకు మూలం ఇదే. నిజామాబాద్ జిల్లా నాయకుడు, మాజీ మంత్రి ఎస్.సంతోష్‌రెడ్డి, టిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖరరావుపై కాలు దువ్వుతున్నాడు. తిరుగుబాటు జెండా ఎగుర వేశాడు. అసలు టిఆర్ఎస్ పార్టీ నాదే అని దబాయిస్తున్నాడు. పార్టీని నిట్టనిలువుగా చీల్చడానికి కుస్తీ పడుతున్నాడు. ఆయన కోపం ఒక్కటే; ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డితో పేచీ పెట్టుకుని అనవసరంగా తన చేత మంత్రి పదవికి రాజీనామా చేయించారన్నది కక్ష ఆ రాజీనామాల సమయంలోనే నిరసన గళం విప్పారాయన. కానీ కెసిఆర్ మళ్లీ ఏదో ఒకరకంగా వైఎస్‌తో రాజీపడి తమ పదవులు తమకు ఇప్పిస్తాడన్న ఆశతో అప్పటికి సర్దుకున్నారు. అయితే ఎన్ని నెలలు గడిచినా అది జరగక పోవడంతో అదే వైఎస్‌తో తానే ఎందుకు రాజీ పడకూడదు అనే ఆశతో ఈ తిరుగు బాటుకు సిద్ధపడ్డాడన్నది బహిరంగ రహస్యం. పూర్వాశ్రమంలో సంతోష్ రెడ్డి

సిఎంతో కెసిఆర్ పేచీ పెట్టుకొని అనవసరంగా తన చేత మంత్రి పదవికి రాజీనామా చేయించాడన్నది సంతోష్‌రెడ్డి బాధ. ఈ వ్యవహారాన్ని ఆయన సరిదిద్దక పోవడంతో తిరుగుబాటుకు సిద్ధపడ్డాడు.

వైఎస్‌కు మిత్రుడు. నిజామాబాద్ రాజకీయాలలో డి.శ్రీనివాస్‌తో పోటీపడి కాంగ్రెస్‌లో ఇమడలేక టిఆర్ఎస్ ఆశ్రయం తీసుకున్నాడు. మంత్రిత్వపు మోజు తీర్చుకున్నాడు.

బయట పడింది ఒక్క సంతోష్‌రెడ్డి మాత్రమే అయినా టిఆర్ఎస్‌లో చాలా మంది ఎమ్మెల్యేలకు, మాజీ మంత్రులకు ఇదే కోరిక వుంది. వారికి టిఆర్ఎస్, కాంగ్రెస్ అనే తేడాలేవీ లేవు. కావలసిందల్లా మంత్రి పదవి, అధికార సుఖం మాత్రమే. తాము అధికార కాంగ్రెస్‌కు మిత్రపక్షం అయినప్పటికీ తమకు ఏ పనీ జరగడం లేదన్న దుగ్ధ టిఆర్ఎస్ కార్యకర్తలలో, ఎమ్మెల్యేలలో బలంగా వుంది. ముఖ్యమంత్రి, మంత్రులు తమను రెండవ తరగతి పౌరులుగా చూస్తున్నారని; తమ తమ నియోజక వర్గాలలో కూడా తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అసంతృప్తితో వున్నారు. కెసిఆర్, నరేంద్రలు కారణం లేకుండా ముఖ్యమంత్రితో పేచీ పెట్టుకోవడం వల్లనే ఈ దుస్థితి అన్నది వీరి అభిప్రాయం. కేంద్రంలో సోనియాగాంధీతోను, మన్మోహన్‌సింగ్‌తోను తమ అగ్రనేతలు బాగా కలిసిపోయి పనులు చేసుకునేటప్పుడు ఇక్కడ మాత్రం ముఖ్యమంత్రితో గొడవ ఎందుకు అని వీరు ప్రశ్నిస్తూనే వున్నారు. కానీ నోటి జిల బాగా ఎక్కువైన నరేంద్ర, కెసిఆర్‌లు గిల్లికజ్జాలు పెట్టుకుని వైఎస్‌ను దూరం చేసుకున్నారు. మునిసిపల్ ఎన్నిక



లలో తమ బలం చూపించి అయినా మళ్లీ వైఎస్‌ను లొంగదీసుకోగలము అనే ఆశ వుండింది వీరిలో. కానీ ఆ ఎన్నికలు టిఆర్ఎస్‌ను మరీ నవ్వుల పాలు చేశాయి. ఒక్క మునిసిపాలిటీలో కూడా తమ ఉనికిని చాటుకోలేక పోయిందా పార్టీ. అప్పటి నుంచి టిఆర్ఎస్ అంటే మామూలు కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా చులకన అయిపోయింది. ఇదెంతకాలం వుండే పార్టీలే అని గేలి చేస్తున్నారు. ప్రజలలో తమ పట్ల విశ్వాసం తరిగిపోవడం వల్ల ప్రత్యేక తెలంగాణా అనే నినాదమే బలహీనపడిపోయింది. ఇదే పరిస్థితిలో, ఇదే పార్టీలో కొనసాగితే తమకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందన్న బెంగ ఒక ప్రక్క కెసిఆర్, నరేంద్రల స్వార్థపూరిత రాజకీయాల ఆధారంగా మాత్రమే పార్టీ నడిస్తే రానున్న మూడేళ్లు తమకు ఏ అధికార సుఖం లేకుండానే గడిచి పోతాయోమోనన్న దిగులు మరొక ప్రక్క టిఆర్ఎస్ ఎమ్మెల్యేలలో బలంగా నాటుకుని పోయి వున్నాయి. ఏదో ఒకరకంగా, దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకున్నట్లు ఈ మూడేళ్లు అధికార ఫలాలు ఆరగించగలిగితేనే తమకు కొంతలో కొంత ఉపశమనం దొరుకుతుందని వీరు ఆశిస్తున్నారు. అందుకు అనుగుణంగా కెసిఆర్ ఢిల్లీలో సోనియాగాంధీని ఒప్పించి తమ మంత్రి పదవులు తమకు ఇప్పించగలిగితే ఏ పేచీ వుండదు. వీరంతా మళ్లీ నువ్వే మా నాయకుడివని కీర్తిస్తూ తిరుగుతారు. లేకుంటే రోజుకొక సంతోష్‌రెడ్డి పుట్టుక రావడం ఖాయం. తెలంగాణా రాష్ట్ర సమితి చరిత్రలో కలిసిపోవడమూ ఖాయం.

ఆర్టీసి సమ్మెను నిర్వీర్యం చేసిన వైఎస్!

ఆర్టీసి సమ్మెను 'నిర్వీర్యం చేయడంలో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు అనూహిత రాజకీయ చతురత ప్రదర్శించాడు. మూడు నెలల క్రితం ఇదే ఆర్టీసి కార్మికులు సమ్మెకు దిగితే వారిని సమ్మె విరమించుకునేటట్లు చేయగలిగారాయన. అప్పటికి, ఇప్పటికీ ఆయన నేర్చుకున్న పరిపాలనా పద్ధతులకు ఇదొక ఉదాహరణ.

హైకోర్టు తీర్పు వల్ల సమ్మె విరమించుకున్న కార్మిక నేతలు ఈ మూడు నెలలుగా ప్రభుత్వంతో చర్చలు జరుపుతూనే వున్నారు. కానీ వారు అడిగిన కీలక కోరికలు వేటినీ రాజశేఖరరెడ్డి గారు అంగీకరించలేదు. ఆర్టీసి ప్రయివేటీకరణ చేయమన్న హామీని స్పష్టంగా ఇవ్వలేదాయన. ప్రయివేటీకరణ ఆలోచన రావడానికి కారణం ఆర్టీసికి వస్తున్న నష్టాలు. వాటిని తగ్గించడానికి ప్రభుత్వ పరంగా చేయవలసిన పనులు చాలానే వున్నాయి. మోటారు వాహనాల పన్ను తగ్గించడం, రాయితీల సొమ్ము పూర్తిగా చెల్లించడం, అప్పుల భారం తగ్గించడం, కొత్త బస్సులు కొనుగోలు చేయడం, స్టేజి క్యారేజీల నెపంతో ఆధునిక బస్సులు తిప్పుతూ, దూర ప్రాంత ప్రయాణీకులను ఆర్టీసికి దూరం చేస్తున్న ప్రయివేటు బస్ ఆపరేటర్లను నియంత్రించడం, లాభసాటి గాని పల్లె ప్రాంతాలలో బస్సులు తిప్పడం వల్ల వస్తున్న నష్టాన్ని పూడ్చడానికి సహాయం చేయడం, నక్సల్స్ వంటి హింసాయుత ఉద్యమాలలో ఆర్టీసి కోల్పోతున్న బస్సులను ప్రభుత్వమే తిరిగి సమకూర్చి పెట్టడం వంటి చర్యలు తీసుకుంటే తప్ప ఆర్టీసికి నష్టాలు ఆగవు. కార్మికులు చేయతల

తరువ 7వ పేజీలో

సమ్మె విరమణకు కార్మిక నేతలను ప్రభుత్వం లొంగదీసుకొన్నదనే భావం కలుగుతోంది. వీరిని వ్యక్తిగతంగా ప్రలోభపెట్టి సమ్మెను నిర్వీర్యం చేశారా లేక భయపెట్టి లొంగదీసుకొన్నారా అన్నది ప్రశ్న?

దాయించడం ఆయన తరం కాలేదు. హైకోర్టు జోక్యంతో పరిస్థితి దారిలోకి వచ్చింది. కానీ ఇప్పుడు మాత్రం కార్మిక సంఘ నాయకులను భయపెట్టి, ప్రలోభపెట్టి, లొంగదీసుకుని, వారంతట వారుగా

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం

జేన్నవాడ, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా. ఫోన్: 08622 - 273595, 253095



కోటి కుంకుమార్చన మహాయజ్ఞం

19.10.2005తేది నుండి 09.11.2005 వరకు

- కోటి కుంకుమార్చనలో పాల్గొను భక్తులు ఉభయం ఒకటికి రూ. 5,116/-లు మరియు రూ. 2,116/-లు దేవస్థాన కార్యాలయంలో చెల్లించి మీ పేరు నమోదు చేసుకొనవలెను. రూ. 5,116/-లు చెల్లించినవారికి సువాసినీ పూజలో పాల్గొనుటకు అనుమతి మరియు అమ్మవారి వెండి డాలరు, ప్రసాదములు ఇవ్వబడును.
- ఉభయదాతలకు వారి ఉభయం రోజు 5 మందికి భోజన వసతి. పూజా సామగ్రి దేవస్థానం వారు సమకూర్చెదరు.
- భక్తులు కోటి కుంకుమార్చన కొరకు తమ గోత్రనామములను మరియు పైన తెల్పిన పూజా రుసుము రూ. 5,116/- లేదా రూ. 2,116/- డి.డి. ద్వారా కార్యనిర్వహణాధికారి, శ్రీ కామాక్షితాయి దేవస్థానం, జేన్నవాడ, పేరున ఏ బ్యాంక్ ద్వారానైనా పంపవచ్చును. పూజానంతరం వారికి పోస్టు ద్వారా ప్రసాదం పంపబడును. చెక్కులు స్వీకరించబడవు.

ఎస్.వెంకట సుబ్బయ్య, బి.ఎ., సహాయకమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

సహకార ఎన్నికల్లో కాంగ్రెస్ హవా!

మొదటి దశలో ఏకగ్రీవంగా గెలిచిన అధ్యక్షుల మీద ఇప్పటికే వత్తిడి పెడుతున్నారు ఆనం సోదరులు. తమకు సంబంధంలేని నియోజకవర్గాలలో, తమతో నిమిత్తం లేకుండా గెలిచిన వారి మీద కూడా రకరకాల వత్తిడులు చేస్తున్నారు. ఆనం వారి నుంచి ఫోన్ అంటే హడలిపోతున్నారు సహకార సంస్థల ప్రతినిధులు.

జిల్లాలో సహకార ఎన్నికలు దాదాపుగా ఏకపక్షంగా కొనసాగుతున్నాయి. గత వర్యాయం సొసైటీ ఎన్నికలలో తెలుగుదేశం హవా పూర్తిగా నడిచింది; సెంట్రల్ బ్యాంకుతో సహా కీలకమైన పదవులన్నీ వారే స్వంతం చేసుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధంగా వుంది. జిల్లాలో అక్కడక్కడా, చెదురుమదురు ప్రదేశాలలో, వ్యక్తిగత స్థాయిలో తప్ప తెలుగుదేశం వాదులు ఒక పార్టీగా పోటీ ఇవ్వలేక పోతున్నారు. సాధారణ జనంతో పెద్దగా సంబంధం లేని ఎన్నికలివి. కేవలం రైతాంగానికి పరిమితమైనవి. పొలం పుట్రా వుండే వారికి తప్ప ఇతరులకు ఓటు లేదు. పొలం వుండేవారిలో కూడా సొసైటీ అప్పుల మీద ఆధారపడేవారికే వీటిపై ఆసక్తి. అందువల్లే ఒక్కొక్క గ్రామంలో యాభై నుంచి వంద మందిలోపు మాత్రమే ఓటర్లున్నారు. రైతాంగంలో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి పట్ల అభిమానం పెరుగుతున్నదే తప్ప తరగడం లేదు. కొన్ని సొసైటీలలో తెలుగుదేశం నేతలు ఎంత ప్రయత్నించినా రైతులను ఆకర్షించలేక పోవడానికి ఇదీ ఒక కారణం కావచ్చు. మరొక ప్రక్క అధికభాగం తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యేలు ఎన్నికల పట్ల అంటీ ముట్టనట్లు ప్రవరిస్తున్నారు. స్థానిక కార్యకర్తలు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు జరిగిపోతున్నా చూసీ చూడనట్లు వుండిపోయారు. సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, విజయరామరెడ్డి, మాదాల జానకిరాం, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డిలు మాత్రమే ఈ ఎన్నికల పట్ల శ్రద్ధ చూపుతున్నారు; తతిమా వారిలో కొందరు అసలే అయిపు లేరు; మరికొందరు అంటీ ముట్టనట్లు ప్రవర్తిస్తున్నారు. జిల్లాలో తెలుగుదేశం చతికల పడిపోయింది అన్న అభిప్రాయం సర్వత్రా కల్గడానికి కారణం ఇదే.

జిల్లాలో అధిక శాతం గ్రామ స్థాయి సొసైటీలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగిపోతున్నాయి. వెంకటగిరిలో 18 సొసైటీలుంటే 12 చోట్ల పోటీ లేదు. సూళ్లూరుపేటలో 8 సొసైటీలకు గాను ఆరింటిలో పోటీ లేదు. కోవూరులో కూడా మూడు సొసైటీలకు ఏకగ్రీవం చేయించాడు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి. జిల్లా మొత్తం మీద 36సొసైటీలు ఏకగ్రీవం అయ్యాయి. ఇంచుమించు అంతే సంఖ్యలో సొసైటీలలో అధికశాతం వార్డులు ఏకగ్రీవంగా జరిగిపోయాయి. ఒకటి రెండు వార్డులకు పోటీ వుండడంతో అవి ఏకగ్రీవం లెక్కలో పడడం లేదు కానీ, ఒక రకంగా ఆ స్థానాలలో ఎన్నిక నామమాత్రమే. జిల్లాలో ఇన్ని సొసైటీలు ఎన్నికలపీడ తప్పించుకోవడం సంతోషించదగిన పరిణామం.

సహకార ఎన్నికలలో సొసైటీల ఎన్నిక మొదటి దశ. సెంట్రల్ బ్యాంకు ఛేర్మన్ ఎంపిక రెండవ దశ. సొసైటీ అధ్యక్షులందరూ కలిసి బ్యాంకు ఛేర్మన్‌ను ఎన్నుకోవాలి. ఆ పదవికి పోటీ పడే స్థాయిలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు రావని స్పష్టంగా అర్థమై పోయింది. ఇక మిగిలింది కాంగ్రెస్. అందులో రెండు వర్గాలు ఇప్పటికే బహిరంగంగా ప్రచారంలో వున్నాయి. జనార్దనరెడ్డి గారి వర్గం తరపున సూళ్లూరుపేట కాంగ్రెస్ నేత వాకాటి నారాయణరెడ్డి ఫాసికాలు కట్టుకుని తిరుగుతున్నాడు. ఆయనకు జిల్లా మంత్రి శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ, కావలి శాసనసభ్యురాలు మాగుంట పార్వతమ్మ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గూడూరు శాసనసభ్యుడు పట్రా ప్రకాశరావు, ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఏకపక్షంగా తమ మద్దతు ఇస్తున్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి శేఖరరెడ్డి గారు కూడా ఇంచుమించు ఆ వైపే మొగ్గు చూపుతున్నట్లు లెక్క రాజ్యలక్ష్మమ్మ గారు ఇప్పటికే 12 సొసైటీలను ఏకగ్రీవంగా సాధించారు; మరొక మూడు నుంచి నాలుగు వరకు గెలవగలమన్న ధీమాతో వున్నారు. నెలవల సుబ్రహ్మణ్యం ఇప్పటికే ఆరు సొసైటీలు తన ఖాతాలో జమ చేసుకుని వున్నాడు. మరొక రెండు తెస్తానన్న ఆత్మవిశ్వాసం వుంది. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏకగ్రీవం చేసుకున్నవి మూడు; పోటీలో మరొక ఐదు లేదా ఆరుగురు అధ్యక్షులను తెస్తానని చెప్తున్నాడు. గూడూరులో మాత్రం లెక్క కొంచం తప్పింది. అక్కడ జనార్దనరెడ్డి వర్గానికి వచ్చే సొసైటీల సంఖ్య ఐదారు మించకపోవచ్చు. ఆత్మకూరు నుంచి కొమ్మి కనీసం నాలుగు ఇస్తానని చెప్పాడట. కావలిలో కాంగ్రెస్ కోటా తొమ్మిదికి తగ్గదని ఎమ్పీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గారు నమ్మకంగా చెప్పున్నారు. ఇక్కడ వరకు లెక్క చూస్తే ఇంచుమించు యాభై దరిదాపులకు వస్తుంది. ఉదయగిరి నుంచి మేకపాటి సోదరులు ఇటే మొగ్గు చూపుతున్నారన్న అభిప్రాయం నిజమైతే ఆ సంఖ్య మరింత పెరుగుతుంది.


జెకె రెడ్డి పక్షంగా సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి చెప్పుకోదగిన సంఖ్యలో సొసైటీలను గెలుచుకునే అవకాశం కన్పించడం లేదు. పెద్దచెరుకూరు, తోటపల్లిగూడూరు, పేడూరు సొసైటీలలో తనకు బలం లేదని అర్థం కావడంతో, మంత్రి నుంచి స్టే తెస్తున్నారాయన. ఆయన బలహీనతకు అదే నిదర్శనం. రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తనకున్న ఐదింటిలో మూడు వరకు గెలుచుకోవచ్చునని అంచనా. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డికి వున్నది ఒకే ఒక సొసైటీ; దాన్ని ఇప్పటికే తన ఇంట్లో అట్టిపెట్టుకుని వున్నాడు. అల్లూరు ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డి ఐదు నుంచి ఏడు వరకు గెలుచుకోగలడని చెప్తున్నారు. గూడూరు నుంచి కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి గారు నాలుగు వరకు తెచ్చి ఇవ్వగలదని అంచనా. ఇవన్నీ కలిపినా పాతిక దాటడం లేదు.

అయితే బ్యాంకు ఛేర్మన్‌గా కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేయాలో నిర్ణయం తీసుకోవలసింది ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి మాత్రమే. పిసిసి నుంచి ఇద్దరు పరిశీలకులు వచ్చి, పరిస్థితి పరిశీలించి ఇచ్చే నివేదిక ఆధారంగా బ్యాంకు ఛేర్మన్ అభ్యర్థి నిర్ణయం జరుగుతుందని పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు ఇప్పటికే ప్రకటించాడు. అందువల్ల ఏ వర్గం ఎన్ని గెలుచుకున్నది అన్న సంఖ్యా బలం కొంతవరకు మాత్రమే ఉపయోగపడుతుందని; తమకు సంఖ్య తగ్గినా ముఖ్యమంత్రి ఆదేశం ఇచ్చి తమనే అభ్యర్థిగా నిలబెడతాడని ఆనం వర్గం ఆశపడుతున్నది. మునిసిపల్ ఎన్నికలలో తమ మాటకే విలువ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు కూడా ఆ పద్ధతే పాటిస్తాడన్నది వీరి అంచనా.

కొరవ 7వ పేజీలో

జె.కె. ఒంటరి పోరాటం

ఆనం బృందం ఎమ్మెల్యేల తరపున జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న జెకె రెడ్డి ఇంచుమించుగా ఒంటరి పోరాటం చేయవలసి వస్తున్నది. ఒంటి చేత్తో ఈ ఎన్నికను నెగ్గుకరాగల సామర్థ్యం ఆయనకు వున్నమాట వాస్తవమే; కానీ ఒక వర్గంగా, ఒక బృందంగా ఎన్నికల బరిలోకి దిగిన తర్వాత, రణ రంగంలో, శత్రు సైనికుల మధ్య ఒంటరిగా నిలవవలసి రావడం కంటే ఇబ్బందికర పరిణామం వేరొకటి వుండదు. జెకె రెడ్డి గారి పరిస్థితి అట్లనే వుందిప్పుడు. బ్యాంకు అధ్యక్ష పదవికి పోటీ చేయాలన్న ఆలోచన కల్గగానే ఆయన తన సోదరుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి, ఆనం సోదరులు, మేకపాటి చంద్రశేఖరరెడ్డిలను వెంటబెట్టుకుని ముఖ్యమంత్రిని కలిసి ఆశీర్వాదం కోరారు. ఆ ఉత్సాహంతో నెల్లూరుకు వచ్చి ఎన్నికల ఏర్పాట్లలో మునిగిపోయారు. అయితే తీరా సమయం వచ్చేసరికి ఆదాల ప్రభాకరరెడ్డిగారు ఢిల్లీ వెళ్లిపోయారు. ఏదో టెండర్ పని వుందని చెప్పి వరసగా ఐదు రోజులు అక్కడే వుండిపోయారాయన.



ఆనం వివేకానందరెడ్డి ఆరోగ్యం బాగా లేదని గదిలోపల తలుపులు బిగించుకుని ఎవరితో మాట్లాడకుండా మూడు రోజులు గడిపేశాడు. మేకపాటి చంద్రశేఖరరెడ్డి ఎవరితో మాట్లాడితే ఏమి తంటానో అన్నట్లు ఉదయగిరిలోనే మకాం పెట్టారు. నెల్లూరు వైపు తల కూడా తిప్పి చూడలేదు.

కాంగ్రెస్‌లో మరొక బ్యాంకు ఛేర్మన్ అభ్యర్థి వాకాటి నారాయణరెడ్డి తెలుగుదేశం వాదులను అదురుదెబ్బ కొట్టి ఏకగ్రీవంగా తడ సొసైటీలో ఎన్నిక కావడంతో; జెకె రెడ్డి సైతం ఏకగ్రీవంగా గెలవడం ప్రతిష్టా సమస్యగా మారింది. ఇందుకూరుపేట సొసైటీ నుంచి ఆ ప్రయత్నం చేశారాయన. తెలుగుదేశం జిల్లా నేత సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి కూడా దాదాపు జెకె రెడ్డి కోరికను అంగీకరించారు. గతంలో జరిగిన చాలా ఎన్నికలలో తనకు, తన పార్టీకి జెకె రెడ్డి నుంచి సంపూర్ణ సహకారం అందివుండడంతో ఆయన అడిగిన ఈ చిన్న కోరికను కాదనలేని మొగమాటంలో పడ్డాడు చంద్రమోహనరెడ్డి. ఆ ప్రతిపాదనకు మొదట మొదట మండల తెలుగుదేశం వాదుల

కొరవ 7వ పేజీలో



ద్వితీయ వర్థంతి

శ్రీ పాపకన్ను

జయచంద్రశేఖర్‌రెడ్డి గారు

మమ్ములను విడిచి 23.10.2005తేదికి రెండేళ్లు గడిచిపోయినా, మీ జ్ఞాపకాలు మా హృదయాలలో పదిలం. మీ కార్యదీక్ష, ప్రేమాభిమానాలు, ఆదరణ, ఆప్యాయతలు మాకు సదా చిరస్మరణీయం. మీ ఆత్మశాంతికై మరియు మీ కుటుంబ సభ్యులకు మనోధైర్యంను ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ...

సిహెచ్.రామమోహన్‌రెడ్డి, B.Tech., - సౌజన్యాదేవి

ఇంజనీర్ & స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్

నెం.505-బి, సాహితి ఎస్టేట్స్, సరస్వతినగర్, నెల్లూరు -3. ఫోన్: 2322495

అవిష్మా హోమ్స్, మియాపూర్ హైదరాబాద్, సెల్: 98851 10600

శ్రీ॥శ్రీ॥ పాపకన్ను జయచంద్రశేఖర్‌రెడ్డి గారు

పెంగలకోన దేవస్థానం ట్రస్టీ బోర్డు మాజీ ఛేర్మన్ మరియు టెంపుల్ ధర్మకర్త

Giri Ads: 98482 96195

సహకార ప్రహసనం

రాష్ట్రంలో సహకార ఎన్నికలు జరుగుతున్న తీరు చూస్తుంటే ఆవేదన కల్గుతున్నది. ఏ లక్ష్యం కోసం, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సహకార వ్యవస్థను విడవకుండా కొనసాగిస్తూ వస్తున్నామో; ఆ మౌలిక లక్ష్యాన్ని చిన్నాభిన్నం చేసే రీతిలో జరుగుతున్నాయి ఈ ఎన్నికలు. సహకార వ్యవస్థ ప్రధాన ఆశయం పరస్పర సహకారం. గడ్డి పోచలు పేని తాడుగా తయారు చేస్తే ఏనుగును బంధించే శక్తి వచ్చినట్లుగా, రైతులలో సంఘటిత శక్తిని ప్రేరేపించడానికి దీన్ని ఒక అస్త్రంగా మలచాలని కలలు కన్నారు సహకార వ్యసవ్థ రూపకర్తలు. ఆ కల నిజం కావాలంటే ఈ వ్యవస్థలో సహకార స్ఫూర్తి వెల్లి విరియాలి. ఏ గ్రామానికా గ్రామంలో రైతాంగం తమలో తాము సహకరించుకుంటూ, తమ అవసరాలకు తగినట్లుగా తమ వనరులను వుపయోగించుకుంటూ, ఒకరి కోసం ఒకరు పని చేస్తూ, అరమరికలు లేకుండా పనిచేస్తేనే సహకార సంస్థల లక్ష్యం నెరవేరుతుంది. కానీ ఇప్పుడు జరుగుతున్నది అందుకు పూర్తి విరుద్ధం.

ఏ విషయమైనా రాజకీయ కోణం నుంచి మాత్రమే చూడడం, రాజకీయ ప్రయోజనాలకు ప్రథమ పీట వేయడం మన ప్రజాస్వామ్య ప్రక్రియలో కొట్టొచ్చినట్లు కన్పడే లోపం. చట్టసభలు, సిద్ధాంతాలు, విధానాలకు మాత్రం రాజకీయాలను పరిమితం చేసి; ఇతరత్రా సంస్థలు, కార్యకలాపాలను రాజకీయాలకు అతీతంగా చూడగలిగితే మన ప్రజాస్వామ్యం మరింత గొప్పగా వికసిస్తుంది. కానీ, దుర దృష్టవశాత్తు అది జరగడం లేదు. తమ కళ్లకు ఎదురు వచ్చే ప్రతి అంశాన్నీ, సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మన నేతలకు అలవాటై పోయింది. వారి కబంధ హస్తాలలో సహకార సంస్థలు కూడా చిక్కుబడి పోయాయి. అందువల్లనే యాభై ఏళ్ల నుంచి ప్రయత్నిస్తున్నా సహకార సంస్థలలో సహకార స్ఫూర్తి లేశ మాత్రం కూడా బ్రతికి బట్టలేక పోతున్నది. ఎన్నోసార్లు దీనిపై మేధావులు తలలు పట్టుకుని ఆలోచించారు; ఎన్నో అధ్యయన సంఘాలు నివేదికలు సమర్పించాయి; వాటి ఆధారంగా ఎన్నెన్నో సంస్కరణలు అమలు జరిగాయి. కానీ అవేవీ సహకార సంస్థల మౌలిక స్వరూపాన్ని, కీలక లోపాలను సరి చేయలేక పోతున్నాయి.

ఇప్పుడు కూడా అటువంటి ప్రయత్నమే జరిగింది. చంద్రబాబు హయాంలో సహకార సంస్థలు నిర్వీర్యం కావడంతో, వాటిని నిజమైన సహకార స్ఫూర్తితో పునరుజ్జీవింప చేయడానికి రాజశేఖరరెడ్డి ప్రభుత్వం కొన్ని సంస్కరణలు ప్రవేశ పెట్టింది. ప్రతి గ్రామీణ పరపతి సంఘాన్నీ లాభసాటిగా మలచడం కోసం, నష్టాలతో నడుస్తున్న వాటిని లాభసాటి సంస్థలలో విలీనం చేసి, ఆర్థికంగా పటిష్టంగా రూపొందించాలని తలపెట్టింది ప్రభుత్వం. సహకార సంస్థలలో రాజకీయ ప్రమేయం వుండ కూడదన్న సదుద్దేశంతోపార్టీ టిక్కెట్ల పద్ధతి ప్రవేశ పెట్టకుండా నిగ్రహం వహించింది. కానీ ఆచరణకు వచ్చేటప్పటికి ఈ సదుద్దేశం గాలిలో కలిసిపోయింది. వీలైనన్ని ఎక్కువ సంఘాలను తమ హస్తగతం చేసుకోవాలన్న అభిలాషను నేతలు అణుచుకోలేక పోవడంతో, పార్టీ టిక్కెట్లు లేకపోయినప్పటికీ రాజకీయ పార్టీల ప్రమేయం మాత్రం తప్పలేదు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల మధ్య ఆధిపత్య పోరుకు సహకార సంస్థలను కూడా పణంగా పెట్టారు నేతలు. ఆ ఆధిపత్యం కోసం ఓటర్లను రాజకీయ పరంగా ప్రభావితం చేయడం, డబ్బు వెదజల్లి ఓట్లు కొనుగోలు చేయడం, బలప్రయోగంతో ప్రత్యర్థులు నామినేషన్ వేయకుండా నిరోధించడం, దౌర్జన్యాలకు తలపడడం, అలివి కాదనుకున్న చోట్ల కిడ్నాప్‌లు, కొట్లాటలు వంటి అసాంఘిక దారులు అనుసరించడం, మాయోపాయాలతో సంస్థలను చేజిక్కించుకోవడానికి అధికారగణాన్ని యథేచ్ఛగా దుర్వినియోగం చేయడం వంటి సకల సభ్యందు రాజకీయ అవలక్షణాలనూ సలక్షణంగా ఈ ఎన్నికలలోకి ప్రవేశ పెట్టారు. దాని ఫలితమే రాష్ట్రంలో సహకార ఎన్నికల రణం కొన్ని చోట్ల రక్తసిక్తం కావడం. ప్రత్యర్థులను ఓట్ల బలంతో నెగ్గుక రాలేని చోట్ల మంత్రుల చేత అప్రజాస్వామికంగా స్టే ఉత్తర్వులు ఇప్పించి, బలవంతంగా ఎన్నికలను వాయిదా వేయించే ప్రయత్నం కూడా చేస్తున్నారు.

వీటన్నిటి వల్ల అధికార పార్టీకి అధిక సంఖ్యలో సంఘాలు చేజిక్కడం శాయం కావచ్చు. కానీ దీనివల్ల సహకార రంగానికి అత్యంత అవసరమైన సహకార స్ఫూర్తి పూర్తిగా నశించి పోతున్నది. తీవ్రమైన రాజకీయ ఆవేశకావేషాలతో ఎన్నికలు జరిగిన గ్రామాలలో ఈ సంస్థలు ఏక పక్షంగా మారుతాయి తప్ప అందరి మేలు కోసం పనిచేయలేవు. గెలిచిన వర్గం నుంచి ఓడిన వర్గం రైతాంగం ఎటువంటి సహకారమూ పొందలేదనడం వాస్తవం. అన్ని ప్రభుత్వ సంస్థల వలెనే ఇవి కూడా అధికార పార్టీ అవసరాలు చూసేవిగా మాత్రమే తయారౌతాయి.

రాజకీయవాదులు రాజకీయ క్రీడలు ఆడుకోవడానికి మన వ్యవస్థలో సంస్థలకు కొదవ లేదు. గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అసంఖ్యాకమైన పదవులున్నాయి. తమ రాజకీయ తృష్ణను, పదవీ కాంక్షను, అధికార దాహాన్ని వాటితో సరిపుచ్చుకుని, సహకార సంస్థల వంటి వాటిని పూర్తిగా రాజకీయాలకతీతంగా రైతు సంక్షేమం కోసం పదలి పెట్టగలిగితేనే ఈ వ్యవస్థ దాని మౌలిక లక్ష్యాల సాధన మార్గంలో పయనించగల్గుతుంది. వాటిని కూడా రాజకీయ ప్రయోజనాలకు బలిపెట్టే కోరికను నేతలు అణుచుకోలేక పోయినప్పుడు సహకార సంస్థలలో సహకారం అనేది నీతి పిరకాయలో నెయ్యి వలె మారిపోతుంది. ఇప్పుడు జరుగుతున్నది అదే. ఇంతటి రాజకీయ కక్షలు, కార్పణ్యాలతో సహకార సంస్థలకు ఎన్నికలు జరపడం కంటే, జరపకుండా పదిలిపేస్తేనే అవి కొంతలో కొంత బాగుపడతాయి.

జిమ్మిర్తైమ

21-10-1955

పేజీలు: 12 వెల:0-2-0

నెల్లూరు ముచ్చట్లు

"ఉక్కు మనిషి"

"ఉక్కు మనిషి" అనే దానికంటే, 'ఉపకారి' అనడం నా మట్టుకు నాకు బాగుంటుంది.

మంత్రి సంజీవయ్య

పీరి పురమందిరోపన్యాసం
'సమ్యగ్గాయతీతి సంగీతం'
'వినదగు నెవ్వరు జెప్పిన'
'నీరము తప్త లోహమున నిల్చి'

ఇత్యాది సాహిత్యోక్తుల ప్రయోగంతో – బ్రీఫ్‌గా, క్లుప్తంగా, సంక్షేపంగా, సందర్భోచితంగా, రుచికరంగా రాణించింది.

***

'సమ్యగ్గాయతీతి సంగీతం' అనగా చక్కగా పాడదగింది గనుక సంగీతం అని అర్థం –

పిల్లల నృత్యంలో మిళితమై అమృతాన్నొలికించిన మన పి.వి.సుబ్బులక్ష్మి మధురగానంపై యుర్వాన్ని సార్థకరించింది అని తాత్పర్యం.

నాటి నృత్య భంగిమలు చక్కని స్థానాలన్నలంకరించినవి.

మన పరిణామ శూల పుత్రిక 4 సంవత్సరాల విజయకుమారి 'గొల్లభామ' లాస్యంలో 'ముద్దుల గోకుల బాల' అన్న పదాన్ని ముద్దు ముద్దుగా నటించిందన్నారు. ఇంకా మరికొందరు పిల్లలు గూడా ముచ్చట గొలిపారు.

50 శాతం ఏళ్ల క్రితం

కొత్త కలెక్టరు

కొత్త కలెక్టరు మొహిబుల్లా గారు 20తేది చార్జి పుచ్చుకొన్నారు. పాత కలెక్టరు రాజారావు రెండు నెలలు సెలవు మీద వెళ్లారు.

కొత్త కలెక్టరు చాలా నెమ్మదస్తుడని, కోపం రానే రాదని, నిదానంగా వింటాడని, ఓపికగా పనిచేస్తాడని తెలుస్తున్నది.

రహస్యం

పాత కలెక్టరు రాజారావు హరిజన మంత్రి సంజీవయ్య గారు వచ్చినప్పుడు దారిపొడుక్కూ ప్రతి ఊళ్లో హరిజనులు పూలమాల వియ్యాలని, గోపాలరెడ్డి గారి కంటే ఎక్కువ స్వాగతం యివ్వాలని రహస్యంగా ఆదేశించాడని ఆత్మకూరు వార్త. కాని పూలమాలలు వేయమని చెప్పి పుండపద్మ గాని గోపాలరెడ్డి గారి కంటే ఎక్కువ మర్యాద చేయమని చెప్పాడనేది ఏ మాత్రం నమ్మడానికి వీల్లేదు. అయితే ప్రోగ్రాంలో లేకపోయినా దారిపొడుక్కూ కర్నూలుకు పొయ్యేటప్పుడు గూడా హరిజన వాడల దగ్గర ఆపి పూలమాలలు వేసింది నిజమేనట. యీ కులతత్వాన్ని సంజీవయ్య గారు కూడా గర్హిస్తారు.

బోసు విగ్రహ ప్రతిష్ఠాపన

ఈ విగ్రహ ప్రతిష్ఠాపన పీఠ నిర్మాణ ఖర్చును సుందర భవన కర్త గడ్డం సుందరరామిరెడ్డి గారు భరిస్తానన్నందుకు సంతోషం. ప్రతిష్ఠాపనోత్సవం వాయిదా పడ్డది.

బంగారుపేట జాతర

జంతుబలిని నిషేధిస్తూ 144 సెక్షన్‌ను ప్రయోగించిన సందర్భంలో పోలీసుల మీద ప్రజలు రాళ్లు రువ్వారని బాష్పవాయు ప్రయోగం చేయబడ్డది. ఈ సందట్లో జంతు బలేమో జరిగిపోయింది.

తరువ 10వ పేజీలో

సమాచార హక్కు సముచితమే

పౌరుల చేతిలో వజ్రాయుధం వంటిది సమాచార హక్కు. ఈ హక్కు ద్వారా పౌరుడికి ప్రభుత్వాన్ని నిలదీసి అడిగే హక్కు సంక్రమించిందనాలి. మన దేశం, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు అవినీతి ఊబిలో కూరుకపోయి వున్నాయి. ప్రభుత్వ శాఖల్లో రెడ్‌టేపిజం నిలువెల్లా కనిపిస్తుంది. ఇంతవరకు ప్రభుత్వ కార్యాలయాల్లోని ఏ సమాచారమైనా లంచమిస్తేనే గాని బయటకు ఇవ్వని పరిస్థితి. సమాచార హక్కు ద్వారా ఆ దుస్థితి దూరం కానుంది. సమాచార హక్కు గూర్చి పౌరుల్లో చైతన్యం తెచ్చే విషయమై స్వచ్ఛంద సంస్థలు, పత్రికలే బాసటగా నిలవాలి.

నెల్లూరు వాస్తు రామచంద్ర

గూడూరులో గ్యాస్ కోసం ఇక్కట్లు

గూడూరు ప్రజలు వంట గ్యాస్ కోసం నానాపాట్లు పడాల్సి వస్తుంది. ఇక్కడ ఒకే గ్యాస్ ఏజన్సీ వుంది. ఈ ఏజన్సీలో బుకింగ్ కోసం 21రోజులు, ఆ తర్వాత సిలిండర్ కోసం మరో 20రోజులు ఎదురు చూడాల్సి వస్తుంది. ఏజన్సీ వారు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. బుకింగ్ చేసిన సిలిండర్‌ను సరిగ్గా ఇళ్లకు చేర్చరు. రిక్షాల వాళ్లు డిమాండ్‌ను బట్టి అమ్మేస్తుంటారు. దీనివల్ల గ్యాస్ కోసం ప్రజలు పొద వాటి 'క్యూ'లో ప్రతినిత్యం నిలబడాల్సిన దుస్థితి దాపురించి వుంది. గూడూరులో గ్యాస్ ఇక్కట్లు తీర్చను వున్నతాధికారులు తగిన చర్యలు తీసుకోమనవి.

గూడూరు సిహెచ్ సురేష్‌బాబు

కార్ల ఫ్యాక్టరీ రాచర్లపాడులో పెట్టండి

వోక్స్ వ్యాగన్ కంపెనీ కార్ల ఫ్యాక్టరీ పెట్టేందుకు విశాఖపట్నం అనువుగా లేదని ఆ కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో జిల్లాలోని తడ ప్రాంతంలోని స్థలంపై తర్జనభర్జన పడుతున్నారు. కొడవలూరు మండలం రాచర్లపాడులో ఇఫ్‌కో ఫ్యాక్టరీ నిర్మాణం కోసం స్వర్గీయ పెళ్లకూరు రామచంద్రారెడ్డి గారు వెయ్యి ఎకరాల స్థలం సేకరించి పెట్టారు. దురదృష్టవశాత్తు ఈ ఫ్యాక్టరీ రాలేదు. ఈ స్థలం అటు చెన్నై, కృష్ణపట్నం పోర్టులకు దగ్గరగా వుంటుంది. జాతీయ రహదారి ప్రక్కనే వుంది. బిట్రగుంట రైల్వే జంక్షన్‌కు దగ్గరే. నెల్లూరు జిల్లా ప్రజా ప్రతినిధులు ఈ స్థలం విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లి ఫ్యాక్టరీ ఇక్కడ పెట్టను ఒప్పిస్తే బాగుంటుంది.

నెల్లూరు టివి నారాయణ

జనవాణి

ప్రకృతి విలయతాండవంతో విలవిల

ప్రపంచంలోని ఏదో ఒకచోట సునామీలు, కత్రినాలు, రీటాలు, అధిక వర్షపాతాలు, భూకంపాలు సంభవిస్తూనే వున్నాయి. పాకిస్తాన్‌లో ఇటీవల సంభవించిన భూకంపం లక్షలాది మందిని పొట్టన పెట్టుకొంది. యుద్ధం చేయకుండానే 300 మంది సైనికులు మృత్యువాత పడ్డారు. వేలాది మంది గాయపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లోనూ వేల మంది చనిపోయారు. మానవ మనుగడకు ప్రకృతి సహకరించాలని అంతర్లీనంగా ఈ ప్రకృతి విలయతాండవాలు చాటి చెప్పాయి. అణు కార్యక్రమాలు, బహుళ అంతస్తుల భవనాలు, ప్రాజెక్టులు, సొరంగ మార్గాలు, సిమెంటు రోడ్లు, ఫ్యాక్టరీలు, బోర్ల వల్ల ప్రకృతి అసమతుల్యానికి గురవుతుందని మానవుడు గ్రహించాలి. వెర్రివేషాలే మానవజాతి అంతరించి పోయేందుకు దోహదపడనున్నాయి.

నెల్లూరు పి.శ్రీవల్లి

కావలి పెద్దాస్పత్రిలో రోగుల ఆకలి కేకలు

కావలి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరిన రోగులు ఆకలి కేకలు పెట్టాల్సి వస్తుంది. ఇక్కడి ఆస్పత్రిలో ఆహారం సరఫరా చేసే కాంట్రాక్టర్ చెడిపోయిన రొట్టె, నీళ్ల పాలు ఇస్తాడు. ఇదేమిటని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతాడు. ఈ విషయమై ఆర్ఎంఓ, డాక్టర్లకు చెప్పినా పట్టించుకోరు. కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి ప్రాతినిధ్యం వహించే జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లో చేరే రోగులు ఆకలి కేకలు పెట్టాల్సిన పరిస్థితి ఆమెకు అవమానకరం కాదా?

కావలి వి.జ్యోతి

తరువ 10వ పేజీలో



తీగేటి శ్రీ బచ్చల వెంకటరాధాకృష్ణయ్య
Retd. Principal

అశ్రునివాళి

గుండెనిండా మమతానురాగాలు నింపుకుని, నిరంతరం మా అభివృద్ధిని ఆకాంక్షించిన మా నాన్న
శ్రీ బచ్చల వెంకటరాధాకృష్ణయ్య గారు
11.10.2005న స్వర్గస్తులైనారు.
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబ సభ్యులు
040 - 27636128

Vishnu Ads: 98854 12619

నెల్లూరు సంగతులు

దొరల కొలువుల్లో బానిసలు

పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోంగార్డులు ప్రభుత్వ జీతం తీసుకొంటూ పోలీసు అధికారుల ఇళ్లలో ఉచితంగా చేస్తున్నారు. పోలీస్ శాఖలో సిబ్బంది కొరత వల్ల రోజువారీ వేతనాల క్రింద 200 మంది హోంగార్డులను ఎంపిక చేశారు. వాస్తవానికి వీరు తమకు కేటాయించిన ప్రాంతాల్లో ట్రాఫిక్ డ్యూటీకి తోడుగా రాత్రిపూట గస్తీ, బందోబస్తు డ్యూటీలు చేయాలి. దీనికి గాను ఒక్కొక్కరికి 70 రూపాయలు దినసరి వేతనం ఇస్తారు. అయితే జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు హోంగార్డులు డ్యూటీలో వున్నట్లు రికార్డుల్లో వ్రాసి ఇళ్ల వద్ద పనులకు పురమాయిస్తున్నారు. పోలీస్ శాఖలో ఆర్డర్లీ వ్యవస్థ రద్దుకాక పోగా హోంగార్డులు

పాపం... హోం గార్డులు

కూడా వీరికి జతకలవడం బాధాకరం. కావలి, గూడూరు, ఆత్మకూరు డిఎస్పీలు, సివిల ఇళ్ల వద్ద హోంగార్డులు పనులు చేస్తూ కనపడుతున్నారు. నెల్లూరులోని ఎఆర్ డిఎస్పీ, ఆర్ఐ, ఎఆర్ ఎస్ఐల ఇళ్ల వద్ద కూడా హోంగార్డులు పని చేస్తున్నారు. మహిళా హోంగార్డులు పోలీస్ అధికారుల ఇళ్లలో వంటావార్పు, పిల్లలను స్కూళ్లకు తీసుకెళ్లి వదలి రావడం వంటి పనులు చేస్తున్నారు. బట్టలు ఉతకడం, కూరగాయలు తేవడం వంటి పనులూ చేస్తున్నారు. 30 శాతం హోంగార్డులు పోలీసు అధికారుల పనుల్లో

తొరవ 11వ పేజీలో



నెల్లూరు పోలీసు సంక్షేమ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ బి.శివధర్‌రెడ్డి.

జైలు ఉద్యోగాల్లో 'నీతిఖైదీ'

నెల్లూరు సెంట్రల్ జైలులో ఖాళీగా వున్న వార్డెన్, డిప్యూటీ జైలర్ పోస్టులకు ఎక్కడలేని గిరాకీ ఏర్పడింది. జైలులో పని చేసే కొందరు వుద్యోగస్తులు, వున్నతాధికారులు వీటి రేటును నాలుగు లక్షల రూపాయలుగా నిర్ణయించారని ప్రచారం చేస్తూ, అడ్వాన్స్‌గా 50 మంది వద్ద 50వేల చొప్పున వసూలు చేసినట్లు తెలిసింది. సెంట్రల్ జైలులో వార్డెన్, డిప్యూటీ జైలర్ పోస్టులు కలిసి నాలుగు ఖాళీగా వున్నాయి. వీటిని భర్తీ చేయను దరఖాస్తులు ఆహ్వానించగా 11 వందల మంది అప్లికేషన్లు పంపారు. 18తేది నిర్వహించిన ఐదు కిలో మీటర్ల పరుగు పందానికి 800 మంది హాజరయ్యారు. దేహదారుఢ్య పరీక్షల అనంతరం వ్రాత పరీక్ష నిర్వహించి వీటిలో మంచి మార్కులు వచ్చిన వారికి ఈ పోస్టులివ్వాలి. కొందరు అభ్యర్థులు ప్రజా ప్రతినిధుల ద్వారా సిఫార్సు చేయించుకొనే ప్రయత్నాలు ప్రారంభించారు. దేహదారుఢ్య పరీక్షలో ఉత్తీర్ణులను చేయనే పలువురు అభ్యర్థుల వద్ద జైలు అధికారులు మామూళ్లు వసూలు చేశారు. ఎప్పుడూ లేనివిధంగా పలువురు పోస్ట్‌కు నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని ముందు కొస్తుండడంతో జైలు అధికారులు అడ్వాన్సులు పుచ్చుకొంటున్నారు.

నారాయణ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు చింతారెడ్డిపాళెంలోని నారాయణ హాస్పిటల్, ది ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి సంయుక్త యాజమాన్యాన 17తేది కొత్తూరు, రామకోటయ్యనగర్‌లోని ప్రగతి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో చిన్న పిల్లల మల్టీస్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ గ్రూప్ సంస్థల ఇన్‌ఛార్జి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే ప్రయోగాత్మకంగా చిన్న పిల్లల మల్టీస్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశాం. పసిడి ఆరోగ్య పథకం క్రింద 47 మంది చిన్నారులను, గర్భిణీ స్త్రీ సంరక్షణ పథకం క్రింద 21 మంది గర్భిణీ స్త్రీలను ఎంపిక చేసి, వారికి తమ హాస్పిటల్‌లో ఉచిత వైద్య సదుపాయాలు, ఆహార వసతి, ఉచిత మందులు పంపిణీ చేస్తామన్నారు. నారాయణ డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రప్రథమంగా దంత పరీక్షలు నిర్వహించేందుకు మొబైల్ వ్యాను ఏర్పాటు చేశామన్నారు. శిబిరంలో నారాయణ హాస్పిటల్ చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్లు శ్రీనివాసులు, ఇఫ్తికర్ అహ్మద్, గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ శైలజ, చెవి ముక్కు గొంతు వ్యాధి నిపుణులు డాక్టర్ కుమార్ చౌదరి, డాక్టర్ లక్ష్మి, రవీంద్రారెడ్డి, ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ కార్యదర్శులు శేఖవరపు వేణుగోపాల్, సత్తార్ కూడా పాల్గొన్నారు.

'కార్పో' కార్మికుల కన్నెర్ర

నెల్లూరు కార్పొరేషన్ పాలనను కమిషనర్ ఉమాపతి అబందరగా మార్చిపారేశాడు. ఉన్నతాధికారుల జీతాలు, కాంట్రాక్టర్ల బిల్లులకు మాత్రం నిధుల కొరత వుండదు. పారిశుధ్య కార్మికుల్లో పర్మినెంట్ సిబ్బంది 400 మంది, సొసైటీ కార్మికులుగా పనిచేసే 500 మందికి నాలుగు నెలల జీతాలివ్వారి. అడిగితే పట్టించుకోవడం మానేశాడు. దీంతో కడుపు మండిన కార్మికులు 17తేది ఉదయం ఆరు గంటలకు కమిషనర్ ఇంటి వద్దకు వెళ్లి విషయమడిగితే తన సహజ నిర్లక్ష్య ధోరణిలో కార్యాలయం వద్దకు రమ్మన్నారు. కలెక్షన్లు రాలేదని చెప్పనారంభించడంతో ఆగ్రహించిన కార్మికులు రెండు లారీల చెత్త తెచ్చి కార్యాలయంలో

జీతాల కోసం...

పోశారు. ఈ సమయంలో కమిషనర్ కారు ఎక్కి బయటకు జారుకోవాలని ప్రయత్నించగా కార్మికులు రెండు గంటలపాటు ఆయన్ను కారు నుంచి బయటకు కాలు పెట్టనీయలేదు. వందేళ్ల నెల్లూరు మునిసిపల్ చరిత్రలో ఎప్పుడూ లేనట్లు 11 గంటల పాటు కార్మికులు కార్యాలయం గేట్లు మూసేసి విధ్వంసమేదీ సృష్టించకుండా తమ పాట్లు పది మందికీ తెలిసేలా ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఇంత గొడవ జరుగుతున్నా కొత్త మేయర్‌గాని, నిత్యం ప్రజల్లో వుంటానని చెప్పు

తొరవ 11వ పేజీలో

ఇవి ముదనష్టపు రోడ్లు

ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలోని రోడ్లు బాగా దెబ్బతిని పోయాయి. ట్రంకురోడ్డులో బోసుబొమ్మ వద్ద, ఎసి కూరగాయల మార్కెట్, మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం ప్రాంతాల్లో రోడ్డు దెబ్బతిని పోయింది. కలెక్టరేట్ దక్షిణపు గేటు ముందు వర్షమొస్తే మోకాటిలోతు నీటికి తక్కువ నిలబడడం లేదు. గాంధీ నగర్ రోడ్డు పరమ దరిద్రంగా తయారయ్యింది. మునిసిపల్ ఆఫీసు నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు రోడ్డు సెలయేరును గుర్తుకు తెస్తుంది. కపాడిపాళెం, కోటమిట్ట, మన్సూర్‌నగర్,

వర్షాలతో వ్యవహారం బట్టబయలు

జెండావీధి, కొరదావీధి, మండపాలవీధి ప్రాంతాల్లో రోడ్లు బాగా దెబ్బతిని పోయాయి. విజయమహల్ గేటు నుంచి కళ్యాణి ఫిలిమ్స్ వరకు సిమెంటు రోడ్డు వేయడానికి వాడిన కంకర పైకి లేచింది. అనితా హాలు రోడ్డు నిత్యం మడుగే. లీలామహల్ ముందు వర్షం సమయంలో తటాకం దర్శనమిస్తుంది. పొగతోట మొదలుకొని రామచంద్రారెడ్డి హాస్పిటల్ వరకున్న వీధులన్నీ వర్షమొస్తే మోకాటిలోతు నీళ్లు నిలిచి పోతున్నాయి. ఈ వీధుల్లోని రోడ్లన్నీ అప్పుడే పరమ దరిద్రంగా తయారయ్యాయి. ప్రధానమైన రాయాజీ

తొరవ 11వ పేజీలో

ప్రబలిన అంటువ్యాధులు

గతవారం రోజులుగా నెల్లూరులో కురిసిన వర్షాలకు పారిశుధ్య పరిస్థితులు క్షీణించి రోగాలు విజృంభించాయి. చిన్న పిల్లలతో పాటు పెద్దలకు విషజ్వరాలు, అతిసార వ్యాధి సోకాయి. దీంతో రామచంద్రారెడ్డి హాస్పిటల్, నెల్లూరు పెద్దాస్పత్రి, జయభారత్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. స్టోన్‌హౌస్‌పేట రేబాలవారి సందులోని ప్రభుత్వ చిన్న పిల్లలాస్పత్రితో పాటు నగరంలో 20కి పైగా వున్న ప్రయివేటు చిన్న పిల్లలాస్పత్రులు వ్యాధిగ్రస్తులైన పిల్లలతో నిండిపోయాయి. సిఎమ్ స్కూల్ ప్రక్క

స్పందనలేని అధికారగణం

నున్న తిరుసుపేటలో డెంగ్యూ జ్వరం సోకి ఒకరు మరణించగా, ఇద్దర్ని చెన్నై తరలించారు. 18తేది నగర శివారు ప్రాంతం చింతారెడ్డిపాళెంలో 40మంది అతిసార వ్యాధి బారిన పడ్డారు. వెంగళరావునగర్, రామకోటయ్యనగర్, పోస్టల్‌కాలనీ, మన్సూర్‌నగర్, కోటమిట్ట ప్రాంతాల్లోని కొళాయిల్లో ఎర్రమట్టితో కలిసిన నీళ్లు వస్తున్నాయి. వీటిని కాచినా రంగు మారడం లేదు. కాచి తాగని వారికి వ్యాధులు సోకుతున్నాయి. పెన్నకు కొత్త నీరు వచ్చినా కార్పొరేషన్ సిబ్బంది ఇంతవరకు క్లోరినేషన్ కార్యక్రమాలు, నీళ్ల

తొరవ 11వ పేజీలో

కృతజ్ఞతాభివందనాలు



పిడుగు మధు
వప్పేరు బ్యాంక్ డైరక్టర్

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ చేర్మన్

మాకు పూజ్యులు, మా అభివృద్ధిని కాంక్షించే గురుతుల్యులైన **సామంతుల గోపాలరెడ్డి, సామంతుల సుబ్బారెడ్డి** గార్ల ఆధ్వర్యంలో మా మిత్రులైన **పిడుగు మధు** ను వప్పేరు బ్యాంక్ 10వ సెగ్మెంట్ (పాత మినగల్లు) నుంచి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు కారకులైన ప్రతి ఒక్కరికి పేరు పేరున **కృతజ్ఞతాభివందనాలు** తెలుపుతూ...

బాలు శ్రీనివాస్
కాంగ్రెస్ నాయకులు

బంతాల మూలకాండయ్య
పాల సొసైటీ ప్రెసిడెంట్ - పాత మినగల్లు

'గంగ' వివరాలు చెప్తాం!

సమాచార హక్కు చట్టం 2005 అమలులో భాగంగా, తెలుగుగంగ భూసేకరణకు సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని అడిగిన వారికి అందిస్తామని తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ పి.వెంకటేశ్వర్లు చెప్పారు. దీనికోసం పౌర సమాచార అధికారులను నియమించామన్నారు. 15తేది జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ విషయంలో సమాచారాన్ని వెల్లడి చేసేందుకు వుద్దేశించిన అధి

తొరవ 11వ పేజీలో



షేక్ గౌసుజాన్ బేగం
జననం : 1.5.1956
మరణం : 24.10.1996

9వ వర్ధంతి

గౌస్‌జాన్!
నిత్యం నీ జ్ఞాపకాలతో జీవిస్తున్న...
భర్త : మహమూద్ బాషా, కలిచేడు

అత్త :	కాలీబీ
కుమారులు - కోడలు :	రఫీ - నూరియాబేగం
కుమార్తె - అల్లుడు :	రెహానా బేగం - రఫీ
మనవడు :	దరబేష్ అహ్మద్

జిల్లా వార్తలు

బుచ్చిలో సహా'కారం'

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సహకార ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. మండలంలో వవ్వేరు, బుచ్చి సహకార సంఘాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ బ్యాంకులలో ఆధిపత్య పోరుకు తెలుగుదేశం, కాంగ్రెస్, బిజెపిలు తమ సత్తా చూపేందుకు నడుం బిగించాయి. వవ్వేరు బ్యాంకు ఎన్నికలలో కాంగ్రెస్ ఛేర్మన్ అభ్యర్థిగా కొండా శేషారెడ్డి, తెలుగుదేశం అభ్యర్థిగా పంచెదుగు చెందిన సూరా శ్రీనివాసులురెడ్డి ఒకటి, తొమ్మిది సెగ్మెంట్ల నుంచి హోరాహోరీగా పోరాడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయం

కాంగ్రెస్, దేశం
నువ్వా - నేనా

దాదాపు ఖరారైనట్టే. ఇక్కడ తెలుగుదేశం అభ్యర్థి మ్యాచ్ ఫిక్సింగ్‌తో అర్ధాంతరంగా ప్రక్కకు తప్పుకున్నారు. ఇక తెలుగుదేశం ఛేర్మన్ అభ్యర్థి సూరా శ్రీనివాసులురెడ్డి తొమ్మిదో సెగ్మెంట్ నుంచి తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి కోటంరెడ్డి సురేష్‌రెడ్డితో హోరాహోరీ పోరాడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి స్థానికుడు, దేశం అభ్యర్థి బయట వ్యక్తి కావడంతో సూరా శ్రీనివాసులురెడ్డి కొంచెం

కొరవ 8వ పేజీలో

నరకం ఈ ప్రయాణం

ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాల ప్రజలు ఎక్కువగా పయనించే నెల్లూరు - ముంబాయి జాతీయ రహదారిపై ప్రయాణం కనాకష్టంగా మారింది. ఈ రోడ్డు జిల్లా సరిహద్దు వరకు బాగా దెబ్బతిని పోయింది. వర్షం పడే సమయంలోనైతే గుంటామిట్టా తెలియక వాహన చోదకులు ప్రమాదాల బారిన

నెల్లూరు -
బొంబాయి రోడ్డుపై...

పడుతున్నారు. నెల్లూరు ఎమ్మెల్యేగా ఎన్నికై, కేంద్రమంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకొన్న పనబాక లక్ష్మి, సంగంలో కాంగ్రెస్ నేత డాక్టర్ ఐవి కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన సన్మానసభకు విచ్చేసినప్పుడు నెల్లూరు - ముంబాయి రోడ్డు దుస్థితిని ప్రజలు ఆమెకు

కొరవ 8వ పేజీలో



మరువూరు గ్రామంలోని పేదలకు బట్టలు పంచుతున్న నెల్లూరు వాసవి క్లబ్ సభ్యులు.

అవినీతి గ్యాస్ లీక్

గూడూరులోని గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు గ్యాస్ పంపిణీ వ్యవహారమై వినియోగదారులను ముప్పుతిప్పలు పెడుతూ మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నారు. రోజుకో నిర్ణయం తీసుకోవడం, క్రమపద్ధతి లేకుండా సిలిండర్లు పంపిణీ చేయడం ఇక్కడ అలవాటుగా మారింది. గ్యాస్ కొరత రాష్ట్రమంతా వున్నా గూడూరుకు మాత్రం ఉదయం, సాయంత్రం కొత్త లోడ్ వస్తూనే వుంది. అయినా గ్యాస్ కొరత గూడూరీయులను పట్టి పీడిస్తుంది. వాస్తవానికి ఏజన్సీలో ముందుగా తమ పేరు బుక్ చేయించుకొన్న వారికి వరుస క్రమంలో గ్యాస్ పంపిణీ చేయాలి. కాని ఏజన్సీలో పనిచేసే సిబ్బంది తమకు పరిచయమున్న వారికి, హోదా కలిగిన వ్యక్తులకు ఎటువంటి బుకింగ్ లేకుండా గ్యాస్‌ను అందజేస్తున్నారు. మిగిలిన వారికి డోర్ డెలివరీ చేస్తామని నమ్మబలుకుతారు. కాని వీరి మాటలు నమ్మితే అంతే సంగతులు. డోర్ డెలివరీ కాదు కదా; వీధికి గ్యాస్ ఆటో కూడా రాదు. గ్యాస్ పంపిణీకి బయలుదేరిన ఆటోలు మధ్యలోని హోటళ్లు, వ్యాపార సంస్థల వద్ద సిలిండర్లు దించేస్తారు. బుక్ చేసిన వారికెవరికైనా డెలివరీ చేస్తే అదనంగా సిలిండర్‌కు 50 రూపాయలు గుంజేస్తారు. జనం కూడా సిలిండర్ దొరికిన సంతోషంలో ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. గూడూరు పట్టణంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు గ్యాస్ కోసం నానాపాట్లు పడుతున్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత మొదలైనప్పటి నుంచి ఆటోలు గ్రామాలకు వెళ్లడం లేదు. గతంలో గ్రామాల నుంచి వచ్చే వారికి బుకింగ్ లేకుండా గ్యాస్ ఇచ్చేవారు. ప్రస్తుతం బుకింగ్ చేసుకవెళ్తే పంపిస్తామంటున్నారు. ఈ విషయమై 'జమీన్‌రైతు' విలేకరి గూడూరు ఆర్డీఓ కత్తి సుబ్రహ్మణ్యంరెడ్డిని వివరణ అడగ్గా ఈ విషయాలన్నీ ఎమ్మార్వో చూస్తున్నారని చెప్పి తప్పించుకొన్నారు.

కొమ్మికి ఒకటి - బొల్లికి ఒకటి

కొత్తగా చేర్పుల పేరిట లక్షల రూపాయలు కుమ్మరించి ఓట్లు చేర్చుకున్న నేతలకే కలువాయి, చేజర్ల సహకార పరపతి సంఘాలు హస్తగతం కానున్నాయి. పది లక్షలు పోసి మూడు వేల మందిని కొత్తగా సభ్యులుగా చేర్పించిన ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య అనుచర వర్గంకే చేజర్ల సొసైటీ దక్కనుంది. కొత్త సభ్యుల చేర్పుల్లో అసక్తి కనబరచిన కొమ్మి వర్గం సొసైటీని బొల్లినేని వర్గానికి ఏకగ్రీవంగా వదలివేయడం ఇష్టంలేక తమ వర్గీయులను 13 సెగ్మెంట్లలో నామ మాత్ర పోటీగా

సొసైటీ
రాజకీయాలు

పెట్టారు. బొల్లినేని వర్గమైన కాంగ్రెస్ పార్టీ వారు చేజర్ల సొసైటీలో 11 సెగ్మెంట్లను గెలుచుకొనేలా వ్యూహాత్మకంగా కొత్త ఓట్లు చేర్పించారు. ఈ సొసైటీ అధ్యక్షునిగా పోటీలో కొమ్మి ఆగర్భ శత్రువు డొంకల రామానాయుడు, భగవాన్‌రెడ్డి, బొద్దులూరి వెంకటరత్నం పేర్లు వినిపిస్తున్నాయి. ఇక కలువాయి సొసైటీ విషయానికొస్తే బొల్లినేని చేజర్లలో కుమ్మరించినంత సొమ్ము ఇక్కడ వెచ్చించలేదు.

కొరవ 8వ పేజీలో

ఇది దొంగలపల్లి

మర్రిపాడు మండలం డిసి పల్లెలో 18వేది రాత్రి దోపిడీ దొంగలు స్వైర విహారం చేశారు. పోలీసులు, ప్రజలు వెంటపడినా వరుసగా దొంగతనాలు చేస్తూనే పోయారు. ముందు డిసి పల్లె సర్పంచ్ ముత్తూరు దొరసానమ్మ మెడలో వేసుకొన్న మూడు సవర్ల బంగారు గొలుసును ఆమె కుటుంబ సభ్యులతో కలిసి

ఏమిటీ
బరి తెగింపు?

నిద్రిస్తుండగా లాక్కొన్నారు. ఆమె పెట్టిన కేకలకు భర్త హజరత్‌రెడ్డి లేవగా ఆయన్ను కర్రలతో కొట్టి గాయపర్చారు. గ్రామస్తులు లేచి ఈ సమాచారాన్ని పోలీసులకు అందించారు. పోలీసులు డిసిపల్లెకు వచ్చి దొంగల కోసం గాలిస్తుండగా జీపు ట్రైరు పంక్చ

కొరవ 8వ పేజీలో

గూడూరులో గోడు గోడు

గూడూరులో దొంగలు మరీ పేట్రేగిపోతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారు. చిన్న పిల్లల పట్ల కూడా దొంగలు కాసింత కరుణ చూపడం లేదు. గూడూరు ఐసిఎస్ రోడ్డులోని బెంగుళూరు వీధిలో ఇంటి ముందు ఆటలాడుకొంటుండిన ఐదేళ్ల బాలికపై ఒక దొంగ దాడిచేసి చెవుల్లోని రింగులు లాక్కెళ్లాడు. ఈ బాలిక సిఎఎం స్కూల్‌లో ఫస్ట్‌క్లాస్ చదువుతుంది. కాలేజీలకు వెళ్లే యువతులు, మార్కెట్‌కు వెళ్లే

దొంగల జోరు

మహిళల మెడల్లోని బంగారు వస్తువులను దొంగలు పట్టుకెళ్లి పోతున్నారు. దొంగతనాలు విచ్చలవిడిగా జరుగుతున్నా పోలీసుల్లో నామమాత్రం స్పందన కూడా కనరావడం లేదు. ఇప్పటి వరకు దొంగతనాలకు బాధ్యులెవరినీ పోలీసులు పట్టుకోక పోవడంపై విమర్శలు రేగుతున్నాయి.

డిప్యూటీ డిఇఓకు
ఆఫీసు లేదు

జిల్లాలో అన్నిరోట్ల పనిచేసే మండల విద్యాశాఖాధికారులకు ప్రత్యేక భవనాల్లో కార్యాలయాలుండగా, గూడూరు డిప్యూటీ డిఇఓ మాత్రం ఒక హైస్కూల్ క్లాస్ రూమ్‌లో సర్దుకోవాల్సి వస్తుంది. గూడూరు డిప్యూటీ డిఇఓ పర్యవేక్షణలో వందలాది స్కూళ్లు పనిచేస్తున్నాయి. కాని ఈయనకు ప్రత్యేక కార్యాలయం లేదు. ఇక్కడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని ఒక క్లాస్‌రూమ్‌లో టేబుల్ ఒకటి వేసుకొని ఫైళ్లన్నీ క్రింద పెట్టుకొని పనిచేస్తున్నాడు. ఒకే ఒక్క బల్బు, ఫ్యాను కూడా లేని ఈ గదిలో చెమటలు కక్కుతూ డివిజన్‌లో విద్యా సంబంధమైన రిజిష్టర్లన్నీ పరిశీలించాల్సిన దుర్గతి ఆయనకు పట్టింది. చదువుల మంత్రి ఈ డివిజన్ నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నా డిప్యూటీ డిఇఓ సొంత కార్యాలయ నిర్మాణానికి ఆమె శ్రద్ధ చూపించక పోవడం విమర్శల పాలవుతుంది.

జొన్నవాడలో కోటి
కుంకుమార్చన ప్రారంభం

ప్రజలు సుఖశాంతులతో వర్థిల్లాలంటూ లోక కళ్యాణార్థమై జొన్నవాడలో ఈ నెల 19 నుంచి కోటి కుంకుమార్చన మహాయజ్ఞం ప్రారంభమైంది. నవంబరు 9వరకు జరిగే ఈ మహాయజ్ఞం కోవూరు శాసనసభ్యుడు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా ప్రారంభమయ్యింది. 20 రోజుల పాటు జరిగే ఈ కోటి కుంకుమార్చన మహాయజ్ఞం కోసం మద్రాసుకు

కొరవ 7వ పేజీలో

వీరంపల్లి గ్రామం మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త!



పాపోలు, ఓగిరాల మరియు శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్
(A Unit of మాదరన్ 'ఐ' హాస్పటల్, నెల్లూరు) ఆధ్వర్యములో
మరియు D.B.C.S. నెల్లూరు వారి సహకారముతో...

బద్ధెపోలు రుక్మిణమ్మ, బద్ధెపోలు మస్తాన్‌రెడ్డి గార్ల
జ్ఞాపకార్థం కుమారులు నారాయణరెడ్డి, శ్రీహరిరెడ్డి,
మాధవరెడ్డి గార్లు నిర్వహించు

మెగా ఉచిత నేత్ర I.O.L శస్త్ర చికిత్సా శిబిరము

తేది: 23-10-2005 ఆదివారం ఉ॥ 9గం॥ల నుండి మ॥ 1గం॥ వరకు
మమతా నర్సింగ్ హోం అధినేత శ్రీహరిరెడ్డి గారి గృహము,
వీరంపల్లి గ్రామం (మనుబోలు మండలం).

ప్రారంభకులు: శ్రీ బి.శివధర్‌రెడ్డి గారు, I.P.S., పోలీసు సూపరింటెండెంట్, నెల్లూరు.

క్యాంపుకు వచ్చిన పేషంట్లకు ఉచిత భోజన సదుపాయం కలదు.

శిబిరం ప్రత్యేకతలు

- ప్రఖ్యాత కంటి వైద్య నిపుణులచే కంటి పరీక్షలు ఉచితముగా చేయబడును.
- ఈ శిబిరంలో కంటి శుక్లమునకు ఆపరేషన్ అవసరమని గుర్తించిన వారిని "మాదరన్ 'ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్, క్యాంప్ సెక్షన్, మమతా నర్సింగ్‌హోం, నెల్లూరునకు అదే రోజు తీసుకొనిపోయి ఉచితముగా కంటి ఆపరేషన్లు చేయబడును.
- ఆపరేషన్ చేయించుకునే వారికి "మాదరన్ 'ఐ' హాస్పిటల్", క్యాంప్ సెక్షన్, మమతా నర్సింగ్‌హోం, నెల్లూరు వరకు రానుపోను ఉచిత వాహన సదుపాయం.
- ఆపరేషన్ చేయించుకునే వారికి భోజనము, మందులు, కంటి అద్దములు ఉచితముగా ఇవ్వబడును.
- ఆపరేషన్ చేయించుకోదలచిన వారు తలస్నానము చేసి తమ వెంట దుప్పటి తీసుకొని రావలెను.

ఈ అవకాశమును పేదలు సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరుచున్నాము.

నెల్లూరు వుబ్బరాలు

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఈ రోజు (21తేది) నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రౌండ్‌లో కొత్తగా కట్టిన అమరవీరుల స్మారక స్థూపాన్ని ఎస్పీ బి.శివధర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. పోలీసు సేవలు మరువలేనివి. ప్రజల కోసం నిత్యం శ్రమించే పోలీసులు విధి నిర్వహణలో తీవ్రవాదులు, మందుపాతరలకు మరణిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతుందన్నారు. సమాజ పరిరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న పోలీసుల త్యాగాన్ని గుర్తు చేసుకొనేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అక్టోబరు 21తేది నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పోలీసు సేవలు భావితరాలు స్మరించుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా స్కూల్ పిల్లలకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు పంచినట్లు ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ డివిఎస్‌ఎన్ మూర్తి, రూరల్ డిఎస్పీ వీరారెడ్డి, నగర సిఐ వరప్రసాద్, రూరల్ సిఐ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చుక్కలనంటిన నిత్యావసర ధరలు

నెల్లూరు మార్కెట్‌లో గత నాలుగైదు రోజులుగా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ విధంగా ధరల పెరుగుదలకు కారణాలు తెలియక సామాన్య, మధ్య తరగతి ప్రజలు లబోదిబోమంటున్నారు. మినప్పప్పు కిలో ధర 28 నుంచి 42 రూపాయలై పోయింది. పెసరపప్పు 29 నుంచి 35 రూపాయల ధర పలుకుతుంది. కందిపప్పు కిలోకు ఐదు రూపాయలు పెరిగింది. ఎరగడ్డలు కిలో పది రూపాయలకు అమ్మేవి ఒక్కసారిగా 20 రూపాయలై పోయాయి. పామోలిన్, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరుకు నాలుగు రూపాయల ధర పెరిగింది. గుడ్డిలో మెల్ల మేలుగా బియ్యం ధరలు మాత్రం పెరగలేదు.

కూరగాయల ధరలు కూడా ఏ రోజుకారోజు పెరిగిపోతూనే వున్నాయి. గత నెలలో కిలో ఐదారు రూపాయలకు దొరికిన టమోటాలు ఒక్కసారిగా 14 రూపాయలయ్యాయి. క్యారెట్ ధర కిలో పాతిక రూపాయలు పలుకుతుంటే; బీన్స్, పందిరి చిక్కుళ్ల కిలో 16 నుంచి 20 రూపాయలు పలుకుతున్నాయి. నెల్లూరు వంకాయలు నిలబెట్టి కిలో 15 రూపాయలమ్ముతున్నారు. కూరగాయలతో పోలిస్తే చికెన్ ధర పరవాలేదనిపిస్తుంది. స్కిన్‌లెస్ కోడి మాంసం 70 రూపాయలమ్ముతుంటే, చేపలు బొచ్చె, గండి రకాలు కిలో 35 రూపాయలకు దొరుకుతున్నాయి. రొయ్యల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. మటన్ ధర మూడు నెలలుగా కిలో 160 రూపాయల దగ్గరే స్థిరపడిపోయింది. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇది ఇంకా పెరిగే అవకాశముంది. పెరిగిన ధరల మూలంగా సామాన్యుడు కడుపు నిండా తిండి తినలేని పరిస్థితి దాపురించింది.

లాలూ ప్రసాద్ పుణ్యాన కొత్త రైలు

కొన్నాళ్ల క్రితం జిల్లాలో పర్యటించిన కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన వాగ్దానం మేరకు నెల్లూరు వాసులకు కొత్త రైలు సౌకర్యం కలగబోతూంది. సింహపురి ఎక్స్‌ప్రెస్ పేరిట నడిచే ఈ రైలు ప్రతినిత్యం రాత్రి 9.15 గంటలకు గూడూరు రైల్వేస్టేషన్‌లో బయలుదేరి ఉదయానికి సికింద్రాబాద్ చేరుతుంది. మార్చి నెలలో ప్రతిపాదించిన రైల్వే బడ్జెట్‌లో ప్రకటించిన ఈ కొత్త రైలును రైల్వేశాఖ సహాయ మంత్రి వేలు 27తేది ఉదయం గూడూరులో జెండా ఊపి ప్రారంభిస్తారు. నెల్లూరీయులకు కొత్త రైలు ప్రసాదించిన లాలూ యాదవ్‌కు మా అభినందనలు.

సోమశిలలో రికార్డు స్థాయిలో నీటి నిల్వ

జిల్లా ప్రజల పాలిట కల్పతరువు సోమశిల ప్రాజెక్ట్ కట్టాక గతంలో ఎప్పుడూ లేనంతగా నీటి నిల్వ సామర్థ్యానికి ప్రాజెక్ట్ చేరుకొంది. 20తేది ప్రాజెక్ట్‌లో రికార్డు స్థాయి 42 టిఎంసిల నీటి నిల్వలున్నాయి. 50 టిఎంసిల వరకు నీటి నిల్వ సామర్థ్యమున్నా కడప జిల్లా అట్లూరు మండలంలోని కొన్ని గ్రామాల్లో వరదనీరు ఇప్పటికే ప్రవేశించింది. పూర్తి సామర్థ్యం కోసం కొంతమేర భూసేకరణ నిధులు ప్రభుత్వం మంజూరు చేయాల్సి వుంది. ఆ పని ఈ యేడాది పూర్తి చేస్తే సోమశిలలో పూర్తి సామర్థ్యంలో నీటి నిల్వ చేయవచ్చు. కలెక్టర్, ఎమ్మెల్యేలు, నీటి పారుదల శాఖాధికారులు ఇప్పటి నుంచే సక్రమ నీటి యాజమాన్య పద్ధతి పాటిస్తే రెండోకారుతో పాటు వచ్చే ఏడాది జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా చేయవచ్చు. దీనికోసం అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేయడం అవసరం.

ఆర్టీసి సమ్మెలో 10 మందిపై కేసులు

ఆర్టీసి సమ్మె సందర్భంగా నెల్లూరు బాలాజీనగర్ ప్రాంతంలో బస్సులకు గాలితీసిన మూడు వేర్వేరు సంఘటనల్లో పది మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పరమేశ్వరి కళ్యాణ మండపం, మినీ బైపాస్‌రోడ్డు ప్రాంతాల్లో జరిగిన ఈ సంఘటనలను తీవ్రంగా పరిగణించిన పోలీసులు కేసులు నమోదు చేశారు.

రక్తదానం చేసిన ఎస్పీ

పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ బి.శివధర్ రెడ్డి 20తేది పోలీసు సంక్షేమ ఆస్పత్రిలో రక్తదానం చేశారు. ఎస్పీతో పాటు మరో 25 మంది పోలీసులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఆపదలో వున్న సాటి ప్రాణాన్ని నిలిపిన వారమవుతామన్నారు. అన్ని దానాల్లో కెల్లా రక్తదానమే గొప్పదన్నారు.

బాలాజీ వాచ్ కంపెనీ సాయం

నెల్లూరు నగరంలో 15 ఏళ్ల క్రితం చిన్న సంస్థగా మొదలయ్యి రాష్ట్ర వ్యాప్తంగా శాఖలు నెలకొల్పిన బాలాజీ వాచ్ కంపెనీ తనవంతుగా సమాజ సేవకు పూనుకొంది. జిల్లాలోని హైస్కూళ్లు, కాలేజీలలో చదువుకొనే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చేతి వాచీలివ్వాలన్న సంకల్పంతో ముందుకొచ్చింది. దీనిలో భాగంగా 17తేది నెల్లూరు ఎస్వీజిఎస్ కాలేజీలో చదివే 30 మంది విద్యార్థులకు బాలాజీ వాచ్ గ్రూప్ సంస్థల అధినేత వై.బాలాజీ చౌదరి వాచీలందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయం చూసుకొనేందుకు వాచీలెంతో అవసరమని హైస్కూళ్ల హెడ్మాస్టర్లు, కాలేజీల ప్రిన్సిపాళ్లు తమ వద్ద చదివే నిజమైన నిరుపేద విద్యార్థుల జాబితాలు అందజేస్తే ఉచితంగా వాచీలందజేస్తామన్నారు. ఒక మంచి పనికి పూనుకొన్న బాలాజీని మనసారా అభినందిస్తున్నాం.

కబ్జాదారుల అరెస్ట్

నెల్లూరు మైపాడు గేటు సమీపంలో ఆంజనేయస్వామి దేవస్థానానికి సంబంధించిన 20 లక్షల రూపాయల విలువ చేసే స్థలాన్ని ఆక్రమించి భవనాన్ని నిర్మిస్తుండిన ఇద్దరు ఆక్రమణదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. సాదా వెంకయ్య, తంజావూరు సత్యనారాయణలపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి 18తేది ధైర్యం చేసి ఫిర్యాదు చేయగా పోలీసులు వీరిని అదువులోనికి తీసుకొన్నారు. నాలుగు కోట్ల రూపాయల విలువ చేసే ఈ దేవస్థానానికి సంబంధించిన స్థలాలను పలువురు కబ్జా చేసి వుండడం విశేషం. వీరిపై చర్యలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖాధికారులు ప్రయత్నాలు ప్రారంభించాలి.

మనసు విప్పి మాట్లాడుకొన్న సిఎం, జనార్దనరెడ్డి!

ఇటు ఆనం సోదరులు, అటు కేంద్రమంత్రి పనబాక లక్ష్మి తనను రాజకీయంగా ఎంత ఇబ్బంది పెడుతున్నా; మానసికంగా హింస పెడుతున్నా ఇంతకాలం మౌనంగా వుండిపోయిన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు తొలిసారిగా పెదవి విప్పారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిని కలిసి మనసు విప్పి మాట్లాడారు. అందరు రాజకీయవాదుల వలె చీటికిమాటికి పత్రికలకు ఎక్కడం, వీధిన పడడం ఆయనకు అలవాటు లేదు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే స్పందన చూపి ఆవేశపడిపోయే తత్వం కూడా కాదు. అందువల్లనే పనబాక లక్ష్మి తనను ఎంతగా అవమానాలకు గురిచేసినా; ఆనం వివేకానందరెడ్డి అవాకులు చెవాకులు పేలి పత్రికలలో తనను గబ్బు పట్టించినా ఇంతకాలం గమ్మునుండి పోయారాయన. మునిసిపల్ ఎన్నికలలో తన స్వంత గూడూరులో కూడా తనను ఇబ్బంది పెట్టినా మౌనం వహించాడు. తన స్వగ్రామం కోట, వాకాడులలో తన అనుచరులను వేధిస్తున్నా వూరకుండి పోయాడు. అయితే దాన్ని అలుసుగా తీసుకుని సహకార ఎన్నికలలో కూడా గూడూరు డివిజన్‌లో పనబాక లక్ష్మి తెలుగుదేశంవాదులతో జతకట్టి కాంగ్రెస్‌వాదులను ఇబ్బందుల పాలు చేయడం ఆయనకు మనసు కష్టం కల్గించినట్లుంది. స్థానిక ఎమ్మెల్యే పట్రా ప్రకాశరావును దమ్మీగా మార్చి, ఆమె పెత్తనం చేయడం; ప్రభుత్వం నుంచి రకరకాల వుత్తర్వులు తెప్పించడం వంటి పరిణామాలు ఆయన్ను బాధ పెట్టినట్లున్నాయి. ఈ దశలో కూడా వీటిపై మౌనం వహించడం ఎంతమాత్రం సరికాదన్న నిర్ణయానికి వచ్చి నేరుగా ముఖ్యమంత్రితోనే సంభాషణకు పూనుకున్నట్లున్నారు.

నెల్లూరు జిల్లా రాజకీయాలలో ఎటువంటి అవాంఛనీయ పరిణామాలు జరుగుతున్నాయో మీరు చూస్తూనే వున్నారు. గూడూరు మునిసిపాలిటీలో అనవసరంగా తన వర్గానికి టిక్కెట్లు కావాలని బలవంత పెట్టి ఎన్నికల వాతావరణాన్ని చిద్రం చేసింది పనబాక లక్ష్మి. టిక్కెట్లు తీసుకున్న తర్వాత కూడా కాంగ్రెస్ అభ్యర్థుల మీద తిరుగుబాటు అభ్యర్థులను పోటీకి పెట్టి ఓడించింది. అయినా సరే మునిసిపాలిటీ గెలుచుకోగలనన్ని స్థానాలు కాంగ్రెస్‌కు వచ్చాయి. కానీ ఛైర్మన్ ఎన్నిక సమయంలో తాను గూడూరుకు వచ్చి ఓటు వేయకపోవడమే కాక, తన మనుషులైన ముగ్గురిని కూడా ఓటు వేయనివ్వకుండా చేసింది. దీనివల్ల నాకే కాదు, పార్టీకి కూడా నష్టం కల్గుతున్నది. మరొక ప్రక్క ఆనం వివేకానందరెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. పిచ్చి చేష్టలు చేస్తున్నాడు. ఇవన్నీ మీరు చెప్తేనే చేస్తున్నామని ఈ ఇద్దరూ ప్రదారం చేస్తున్నారు. అది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. నా సతీమణి రాజ్యలక్ష్మికి మంత్రి పదవి కోసం నేను ఈ అవమానాలన్నీ సహిస్తున్నానని ఎగతాళిగా మాట్లాడుతున్నారు. మీ ఉద్దేశం కూడా అదే అయితే చెప్పండి. ఇప్పటివరకు నేను మీకు వ్యతిరేకంగా ఎక్కడా ఏమీ మాట్లాడలేదు, ఏ పనీ చేయలేదు. ఎన్నికలకు ముందుగానీ, తర్వాతకానీ మీకు నష్టం కల్గించే చర్య ఏదీ తీసుకోలేదు. నెల్లూరు జిల్లాలో ఈ ఇద్దరూ కలిసి నా ఓర్పును పరీక్షిస్తున్నారు. వారిని మీరే దారికి తేగలిగితే బాగుంటుంది... అని నిర్మొగమాటంగా చెప్పాడట ముఖ్యమంత్రికి.

దానికి వైఎస్ నుంచి సానుకూలమైన స్పందనే వచ్చినట్లు తెలుస్తున్నది. వీరిద్దరూ నా పేరు దుర్వినియోగం చేస్తున్న సంగతి నాకు కూడా తెలుస్తున్నది. మునిసిపల్ ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్పీల మాట ప్రకారం వెళ్లాలని రాష్ట్రమంతటా ఒక విధాన నిర్ణయం తీసుకున్నాము కాబట్టి అట్లా జరిగింది. అయితే పనబాక లక్ష్మికి టిక్కెట్లు ఇవ్వమని నేను ఎవరికీ చెప్పలేదు. పిసిసి అధ్యక్షుడి దగ్గర నా పేరు వాడినట్లున్నారామె. అది తప్పు. వివేకానందరెడ్డి మాటల వల్ల మీకు కాదు, నాకు కూడా చీకాకులు వస్తున్నాయి. అతడికి ఎన్నిసార్లు చెప్పినా పద్ధతి మార్చుకోవడం లేదు. ఏదో ఒక సందర్భంలో నేనే తగిన విధంగా పద్ధతి సరిదిద్దుతాను... అని సమాధానం చెప్పారట ముఖ్యమంత్రి.

దీని ప్రభావం వల్లనే కాబోలు, కేంద్రమంత్రి పనబాక లక్ష్మిని దూకుడు తగ్గించుకోవలసిందిగా సలహా ఇవ్వడం. ఇకనైనా జిల్లా రాజకీయాలలో వర్గ పీడ తొలగి సామరస్య వాతావరణం ఏర్పడితే అందరూ సంతోషిస్తారు.

పనబాక లక్ష్మి

12వ పేజీ కొరవ

కొంచం కలవరపడిన ఆమె, మీ ఇష్టం సార్, మీరు చెప్పినట్లే చేస్తాను, నాకేమీ జిల్లా రాజకీయాల మీద ఆసక్తి లేదు, ఇక నుంచి జాగ్రత్తగా వుంటాను అని నచ్చచెప్పి వెనుతిరిగి వచ్చారట.



ఆర్టీసీ సమ్మె

మొదటి పేజీ కొరవ

పెట్టిన సమ్మెలో ముఖ్యభాగం ఇదే. ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాలు, కరవు భత్యం వంటివి రెండవ కోవకు చెందుతాయి. అయితే ప్రభుత్వం ఈ రెండు భాగాలలోనూ కార్మికులు అడిగిన కోరికలు తీర్చ లేదు. ఏదో కంటితుడుపుగా ఒకటి రెండు డిమాండ్‌లను సమ్మతించడం తప్ప చిత్తశుద్ధితో ఆర్టీసీ సంస్థ క్షేమాన్ని కాంక్షించే చర్యలకు ఒప్పుకోలేదు. అయినా సరే నాయకులు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు.

దీనికి కారణం ఏమిటి అనే ప్రశ్న ప్రతి కార్మికుడిలోను కల్గుతున్నది. ఒక రకంగా చెప్పాలంటే నేతలను ప్రభుత్వం లొంగదీసుకున్నదనే భావం కల్గుతున్నది. అట్లా లొంగిపోవడానికి కారణం ఏమిటి? కార్మిక నేతలను వ్యక్తిగతంగా ప్రలోభ పెట్టి సమ్మెను నిర్వీర్యం చేశారా లేక భయపెట్టి లొంగదీసుకున్నారా అన్నది ప్రశ్న. ఈ రెండింటిలో ఏదైనా నిజం అయి వుండ వచ్చు అన్నదే సాధారణ కార్మికుల నిశ్చితాభిప్రాయం. ఏదో ఒక బలహీనతకు లోబడకుంటే సమ్మెను సగంలో మానుకోవలసిన అవసరం ఏమిటి అని అడుగుతున్నారు కార్మికులు. వారికి ఇటు కార్మికులు అటు ప్రతిపక్షాల నుంచి కూడా పూర్తి సహకారం, మద్దతు లభించింది. సిపిఐ నేత సురవరం సుధాకరరెడ్డి, సిపిఎం నేత బివి రాఘవులు బహిరంగ ప్రకటనతోనే ప్రభుత్వాన్ని ఎదిరించి అయినా సమ్మెకు మద్దతు పలుకుతామని చెప్పారు. అత్యవసర సర్వీస్‌లు చట్టాన్ని అమలులోకి తెస్తే ఊరుకోమని హెచ్చరించారు. తెలుగుదేశం కూడా సమ్మెను బలపరచింది. అయితే కార్మిక నేతలు ఈ సహకారాన్ని వాడుకోవడంలో ఆసక్తి చూపలేదు. అందువల్లనే సమ్మె జరుగుతున్నా ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులతో సగం బస్సులు నడిపింది. సాధారణంగా కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, వారు సమైక్యంగా నిలబడితే డిపో నుంచి బస్ బయటకు తేవడం అసాధ్యం. కానీ ఏ డిపో ముందు కూడా ప్రభుత్వం చేస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ప్రతిఘటించడానికి నేతలు పథకాలు అమలు చేయలేదు. కనీసపాటి ప్రతిఘటన కూడా ఇవ్వలేదు. సమ్మె సమయంలో కార్మికులు డిపోల ముందు సమీకరించి ధర్నాలు, ప్రదర్శనలు కూడా చేపట్టలేదు. ఒకరకంగా చెప్పాలంటే కార్మిక నేతలే మొదటి రోజు నుంచి సమ్మెను బలహీనపరుస్తూ వచ్చారనే అభిప్రాయం కల్గుతున్నది.

మరొక ప్రక్క ప్రభుత్వంతో ఏదో ఒక రాజీ ఒప్పందం చేసుకోవాలన్న తొందర, ఆదుర్దా కార్మిక నేతలలో కన్పించిందే తప్ప, ప్రభుత్వ ప్రతినిధులలో అగుపడ లేదు. వారు చాలా నిమ్మళంగా వుండిపోయారు.

ఏది ఏమైనా ఆర్టీసీ సమ్మె విషయంలో కార్మిక నేతలను చాలా తెలివిగా లొంగదీసుకుని, తన కాళ్ల దగ్గరకు రప్పించుకున్నాడు ముఖ్యమంత్రి. భవిష్యత్తులో మరే ప్రభుత్వ విభాగం వుద్యోగులు సమ్మె తలపెట్టాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించి మరీ నిర్ణయం తీసుకోవలసిన రీతిలో భయపెట్టాడు.

సహకార ఎన్నికలు

2వ పేజీ కొరవ

అయితే మునిసిపల్ ఎన్నికలు ఒక్క నెల్లూరు నగరానికి మాత్రమే పరిమితం. దాని పరిధిలో వున్నది ముగ్గురే ఎమ్మెల్యేలు. కానీ సహకార ఎన్నికలు మొత్తం జిల్లాకు సంబంధించినవి. మొత్తం పదకొండు మంది ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఒక్క ఆనం సోదరుల మాటకు విలువ ఇచ్చి నిర్ణయం తీసుకుంటాడా ముఖ్యమంత్రి? అట్లా జరిగే దానికంటే జరగక పోవడానికే అవకాశాలు హెచ్చు. మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయానికి మన్నన ఇచ్చే పరిస్థితులలో ఎమ్మెల్యేల సంఖ్య మాత్రమే లెక్కలోకి తీసుకుంటారా, లేక వున్న ఎమ్మెల్యేలు సమీకరించిన సొసైటీ అధ్యక్షుల సంఖ్యను పరిగణనకు తీసుకుంటారా అన్నది ప్రశ్న.

బ్యాంకు ఛేర్మన్ ఎన్నికకు కనీసం మరొక పదిహేను నుంచి ఇరవై రోజుల వ్యవధి వుంది. అప్పుడు కానీ ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరకవు. అప్పటి వరకు సొసైటీ అధ్యక్షులను భద్రంగా దాచుకోవడం ఇటు జెకె రెడ్డికి, అటు వాకాటి నారాయణరెడ్డికి పెద్ద పరీక్షే. మొదటి దశలో ఏకగ్రీవంగా గెలిచిన అధ్యక్షుల మీద ఇప్పటికే వత్తిడి పెడుతున్నారు ఆనం సోదరులు. తమకు సంబంధం లేని నియోజకవర్గాలలో, తమతో నిమిత్తం లేకుండా గెలిచిన వారి మీద కూడా రకరకాల వత్తిడులు, పలుకుబడులు, ప్రలోభాలు ప్రయోగిస్తున్నారు వారు. ఆనం వారి నుంచి ఫోన్ అంటే హడలి పోతున్నారు సహకార సంస్థల ప్రతినిధులు. అంత గట్టి ప్రయత్నం ఇప్పటి వరకు వాకాటి నారాయణరెడ్డి వైపు నుంచి మొదలైనట్లు కన్పించడం లేదు, తన బాగోగులు చూసుకోవడానికి జనార్ధనరెడ్డి వున్నాడులే అన్న ధైర్యం ఒక ప్రక్క, ఏ నియోజక వర్గంలో ఆ ఎమ్మెల్యేలు తమ తమ సొసైటీ అధ్యక్షులను కాపాడుకుంటారు లెమ్మనే నమ్మకం మరొక ప్రక్క దండిగా వున్నట్లుంది నారాయణరెడ్డిలో.

జె.కె.

2వ పేజీ కొరవ

నుంచి కొంతలో కొంత సానుకూలత వ్యక్తమైంది కూడా. తమకు కొన్ని వార్డులు ఇస్తే, జెకె రెడ్డిని ఏకగ్రీవంగా గెలిపించడానికి అభ్యంతరం లేదని చెప్పారు వారు. ఈ దశలో స్థానిక ఎమ్మెల్యేగా ప్రభాకరరెడ్డి అందుబాటులో వుండి వుంటే, చర్చలలో పాల్గొని వుంటే ఈ ప్రతిపాదన కార్యరూపంలోకి వచ్చి వుండేది. కానీ ఆయన ముఖం చాటేయడంతో జెకె రెడ్డి ఒంటరి వాడై పోయాడు. స్థానిక తెలుగుదేశం వాదులతో సరైన పద్ధతిలో చర్చలు జరిపే వారు లేక, మనస్పర్థలు పెరిగి, ఏకగ్రీవ ప్రయత్నం విఫలమై పోయింది. తడలో స్థానిక తెలుగుదేశం వాదులు ఎంత ప్రతిఘటించినా వాకాటి నారాయణరెడ్డి ఏకగ్రీవంగా గెల్చుకుని బయటపడడం, ఇందుకూరుపేటలో సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఎంత సానుకూలంగా వ్యవహరించినా తనకు పోటీ తప్పక పోవడం జెకె రెడ్డి గారిని కొంత సంకట పరుస్తున్న మాట వాస్తవం. పోటీలోకి దింపిన ఎమ్మెల్యేలు, పూర్తి సహకారం అందించి వుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. నామినేషన్ల సమయంలోనే నడి సముద్రంలో వదిలేసి వెళ్లిన ఎమ్మెల్యేలు, రేపు బ్యాంకు ఎన్నికలలో కూడా ఇదే మాదిరి దగా చేస్తే పరిస్థితి ఏమిటి?


గూడూరులో గోడు

5వ పేజీ కొరవ

చెందిన డాక్టరు గుండ్రా మధుసూధన్‌రెడ్డి, వారి శ్రీమతి పద్మావతమ్మ దాదాపు ఆరు లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. 20 తేది నుంచి వచ్చే నెల 7వరకు ప్రతి నిత్యం గణపతి పూజలు ప్రారంభమై ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీచక్ర సేవావరణపూజ, గోపూజ అనంతరం 8 నుంచి 1గంట వరకు 27 మంది ఋత్విక్కులతో 10 అవర్తాల కోటి కుంకుమార్చన పూజ జరుగుతుంది.

కంభంకు మేకపాటి సవాల్

ఎమ్మెల్యేగా వున్నప్పుడు కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు స్వాహా చేసిన కంభం విజయరామిరెడ్డికి తనను విమర్శించే నైతిక హక్కు లేదని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. 19తేది మర్రిపాడులో విలేకరులతో మాట్లాడుతూ 10 కోట్ల రూపాయల పనులను కంభం విజయరామిరెడ్డి అసలు చేయకుండానే నిధులు దిగమింగారు. ఈ వ్యవహారాలపై బహిరంగ చర్చకు సిద్ధమైతే తాను నిరూపిస్తానన్నారు. కంభం ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో సంపాదించిన ఆస్తులు పది తరాల వరకు దర్జాగా కూర్చొని తిన్నా తరగవన్నారు.



కోవూరులో జరిగిన జిల్లా అర్చకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి.

దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు

గూడూరు బజారువీధిలో గాంధీ బొమ్మ సమీపంలో వున్న రెండు ఇనుప విద్యుత్ స్తంభాలు పూర్తిగా దెబ్బతిని ఏ క్షణంలోనైనా కూలడానికి సిద్ధంగా వున్నాయి. ఈ రెండు స్తంభాలు తీగలను ఆధారం చేసుకొని గాలిలో వేలాడుతున్నాయనవచ్చు. బేస్ మొత్తం తుప్పుపట్టి తెగిపోయాయి. ఈ సెంటర్‌లో నిత్యం జనం నిండి వుంటారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి. దీనికితోడు గాలివీస్తే ఏదో ఒక ప్రమాదం తప్పదు. ట్రాన్స్‌కో అధికారులు తమ కుంభకర్ణ నిద్రవీడి ఈ స్తంభాలు స్థానే కొత్త స్తంభాల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాల్సి వుంది.


ఇరుకు రోడ్లపై ప్రజల అవస్థలు

గూడూరు పట్టణంలోని రోడ్లను అభివృద్ధి చేయడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో ఇరుకు రోడ్లపై ప్రజలు నానా పాట్లు పడవలసి వస్తుంది. రాపూరు, పొదలకూరు, వెంకటగిరి బస్సులు గూడూరు టౌన్ మీదుగానే వెళ్తాయి. పాఠశాలలు, కళాశాల బస్సులు, ఆటోలు, కార్లు, స్కూటర్లతో గూడూరు రోడ్లు నిత్యం రద్దీగా వుంటాయి. ట్రాఫిక్ రద్దీలో ప్రజలు రోడ్లపై నడవడం కనాకష్టంగా మారింది. సాయంత్రం షాపింగ్‌కు వచ్చిన జనాలు రోడ్లపైనే వాహనాలు పెట్టేస్తుండడంతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంటుంది. ట్రాఫిక్‌ను గాడిలో పెట్టను పోలీసులు శాస్త్రీయ పద్ధతులు అవలంభించక పోగా ప్రజలపై లాఠీలు ప్రయోగించి విమర్శల పాలవుతున్నారు. గూడూరులో రోడ్ల విస్తరణకు రెండు కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మునిసిపల్ ఎన్నికల ముందు విడుదల చేసింది. ఈ నిధులను సక్రమ వినియోగానికి కొత్త పాలకవర్గం కార్యాచరణను రూపొందిస్తే బాగుంటుంది.

బోగోలులో విద్యుత్ కోత

బోగోలు మండల ప్రజలను విద్యుత్ కోత అల్లాడిస్తుంది. ప్రతినిత్యం 8గంటల పైగా విద్యుత్ కోత విధిస్తున్నారు. రాత్రి వేళల్లో సైతం కోత విధిస్తుండడంతో తిప్పదొంగలు విజృంభిస్తున్నారు. దీనికి తోడు లోఓల్టేజి సమస్యతో టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, లైట్లు కాలిపోతున్నాయి. ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు, పాత ట్రాన్స్‌ఫారాల మూలంగా మండలంలో విద్యుత్ సరఫరా సమస్యగా మారింది. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని పరిస్థితి చక్కదిద్దాల్సి వుంది.

అన్ని ప్రముఖ కంపెనీల మందులు లభించును
వివేకా మెడికల్స్
పొగతోట, నెల్లూరు
ఫోన్: 2327691



కీ॥శే॥ బిరుదవోలు రమణారెడ్డి గారు
మరణం : 14-10-2005

ఉత్తరక్రియలు

మా ఇంటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే జ్యోతి, మా అభివృద్ధికి కారకులు, అనురాగంతో మమ్మల్ని తన గుండెలలో దాచుకొన్న ప్రేమమయుడు

శ్రీ బిరుదవోలు రమణారెడ్డి గారు (హిందుస్థాన్ మెటల్‌వర్క్స్, నెల్లూరు)

తేది 14.10.2005న స్వర్గస్తులైనారు. వారి పెద్దకర్మ 53-33-29, K.R.M. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

నిలుపు : 26-10-2005
ఎత్తురేపు : 27-10-2005

భార్య: బిరుదవోలు యశోదమ్మ

కుమారుడు - కోడలు:
బిరుదవోలు భానుప్రకాష్‌రెడ్డి - సుజాత

కుమార్తెలు - అల్లుళ్ళు
చల్లా కౌసల్య - రామచంద్రారెడ్డి
సామాను సులోచన - జయరామిరెడ్డి

మరియు మనుమలు, మనుమరాండ్రు

'దుష్కృత దోషం'

ఆర్.రంగారావు హైదరాబాద్

* సిటీలో మోడర్నుగా ఇల్లు కట్టాం. వరి స్థితులేమీ బాగోలేవు? ప్లాను పంపిస్తున్నాను.

ప్లాను ప్రకారం వాస్తు లక్షణాలేవీ మీ యింటికి లేవు. 'దుష్కృత దోషం' అధికం. ఇప్పుడు సరిచేసుకోవడమే మార్గం.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 2338159

4వ వీధి, గాయత్రినగర్,
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4

జె.జయరామిరెడ్డి సికింద్రాబాద్

* ఇంటికి బోలెడు దబ్బు అయిపోయింది? కరెక్షన్స్ చేస్తూనే వున్నాము.

నిర్మాణానికి ముందే వాస్తు చూపించుకోవాలి, ఇప్పుడు కరెక్షన్స్ కాదు. మత్స్య యంత్రంతో ప్రయోజనముండవచ్చు.

ఎస్.సుప్రజ బెంగుళూరు

* మిద్దెపైన బెంగుళూరు టైల్స్ వేశాము. అందరూ, హెచ్చుతగ్గులు అంటున్నారు. ప్లాను చూడండి?



ప్లాను చూశాను. లక్షల బిల్డింగుకు, లక్షణమైన వాస్తు లేదు. ప్రభావాల్ని అనుభవించక తప్పదు!

డి.హరిచందన నెల్లూరు

* వాయువ్యం సెప్టిక్ ట్యాంకు వుంటే ఏమిటి? తప్పుంటారా?

వాయువ్యం దోషం. విపరీతమైన వత్తిడులు స్త్రీ పురుషుల అనారోగ్యం కలుగుతాయి.

డి.సుజిత నెల్లూరు

* నైరుతిలో సెప్టిక్ ట్యాంకు వుండకూడదా? వుంటే ఏమౌతుంది?

అనారోగ్యం, మరణం ఏదైనా సంభవిస్తుంది. యజమానిని యాక్సిడెంటల్‌గా నిర్వర్యుల్ని చేస్తుంది గుంట.

డి.విష్ణుప్రియ నెల్లూరు

* ఆగ్నేయంలో సెప్టిక్ ట్యాంకు చాలా ఇళ్లలో వుంది? వాళ్లకేమీ కాదా?

స్త్రీలు రోగాలు, మతిభ్రమణంతో బాధపడతారు. కుళ్లేళ్లు పనికిరాకుండా పోతారు. యజమాని భ్రష్టుడవుతాడు.

డి.శ్రీహరిరెడ్డి నెల్లూరు

* ఈశాన్యంలో సెప్టిక్ ట్యాంకు వుంది వచ్చా? వుంటే ఏమౌతుంది?

ఈశాన్యంలో ట్యాంకు వున్న గృహాలు శిథిలమై పోయాయి. ఇంట్లో వాళ్లు వలసలు పోతారు. చితికి పోతారు.

డి.శేషఫణి చెన్నై

* ఇంటి బయటకు బాత్రూములు 'బాక్స్' రూపంలో వచ్చాయి. అలా రావచ్చా?

ఇల్లు చతురస్ర, దీర్ఘ చతురస్రాలలో వుండాలి. ఏ బాక్సులు బయటకు రాకూడదు. ఇది అసమాంతర వేధ అవుతుంది.

కొమ్మికి ఒకటి

5వ పేజీ కొరవ

కలువాయిలో తన ముఖ్య అనుచరులైన కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులకు కొత్త ఓటర్లను చేర్పించమంటూ రెండు లక్షల రూపాయలు ముట్టచెప్పి చేతులు కడిగేసుకున్నారు. అలాగే ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే ఇక్కడి తన ముఖ్య అనుచరులకు పాతిక వేలు ఇచ్చి మొక్కుబడి చెల్లించుకున్నారు. నాయకులు ఎక్కువైన కలువాయి కాంగ్రెస్‌లో ఐక్యత కొరవడి ఓ నాయకుడు కొమ్మి అనుచరులతో దోస్తి నడుపుతుండడంతో ఎవరికి వారు ఎడమొఖం పెడమొఖంగా వుంటూ సొంత సొమ్ము వెచ్చించి కొత్త ఓట్లు చేర్చడంలో విఫలమయ్యారు. కలువాయి సొసైటీలో అధ్యక్షులుగా ఏలి అపార అనుభవం వున్న ముగ్గురు నాయకులు కాంగ్రెస్‌లో వుండి లేనట్లయ్యారు. కలువాయిలో కొమ్మి వర్గం ఐదు లక్షలు కుమ్మరించి పెయిడ్ సెక్రటరీల అండతో చేర్పులో 1500 కొత్త సభ్యులను చేర్పించారు. 10 సెగ్మెంట్లలో తమదే ఆధిక్యత వుండేలా వ్యూహం పన్ని సొసైటీ తమకే దక్కేలా మలుచుకున్నారు. 10 సెగ్మెంట్లను తామే కచ్చితంగా గెలుచుకుంటామని కొమ్మి వర్గం చెబుతుండగా, ఒకటి రెండు ఓట్ల మెజారిటీతోనైనా గెలిచి తొమ్మిది స్థానాలు గెల్చి సొసైటీని దక్కించుకొంటామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కలువాయి సొసైటీ కొమ్మి అనుచరుల పరమైతే అధ్యక్షునిగా కాంట్రాక్టర్ పెంచలరెడ్డి ఎన్నిక కావచ్చంటున్నారు.

కాంగ్రెస్ ఖాతాలో మర్రిపాడు సొసైటీలు

మర్రిపాడు మండలంలో కాంగ్రెస్ - తెలుగుదేశం పార్టీ వర్గీయుల మధ్య 'సహకారం' వెల్లివిరియడంతో భీమవరం, బూదవాడ సొసైటీలు కాంగ్రెస్ సొంతమయ్యాయి. భీమవరం సొసైటీ అధ్యక్షునిగా ఆరికట్ల గోవిందయ్య, బిజివేముల రవీంద్ర రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక ఇక లాంఛన ప్రాయమే ననాలి. బూదవాడ సొసైటీలో తెలుగుదేశం పార్టీకి చెందిన వారెవరూ పోటీ చేయలేదు. ఈ సొసైటీ అధ్యక్షుడు కానున్న రవీంద్రరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే చంద్ర శేఖర్‌రెడ్డి మేనల్లుడు. భీమవరం సొసైటీ అధ్యక్షునిగాతొలిసారి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరికట్ల గోవిందయ్య ఎన్నిక కానున్నారు. గతంలో ఈ సొసైటీ కాంగ్రెసీయులకు వ్యతిరేకంగా వుండేది.

నరకం

5వ పేజీ కొరవ

వివరించారు. మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి, ముంబాయి రోడ్డును అద్దంలా తీర్చిదిద్దుతానని పనబాక లక్ష్మి హామీ ఇచ్చారు. కాని హామీ ఇచ్చి ఆరు నెలలైనా ఇంతవరకు రోడ్డుపై తట్టెడు మట్టి చల్లించిన పాపాన పోలేదు. ఎన్డీఏ హయాంలో పనులు పూర్తయిన పథకాలను ప్రారంభించడం మినహా పనబాకలక్ష్మి చెప్పుకొనేదానికైనా జిల్లాకు సాధించి పెట్టిన పని ఇప్పటి వరకు ఒకటి కూడా లేదు.

సహకారం

5వ పేజీ కొరవ

కష్టపడాల్సి వస్తుంది. వవ్వేరు బ్యాంకు పరిధిలో 13 సెగ్మెంట్లు వుండగా 10 సెగ్మెంట్లు కోవూరు నియోజక వర్గంలోనికి మిగతా మూడు సెగ్మెంట్లు అల్లూరు నియోజక వర్గంలోనికి వస్తాయి. కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛేర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఛేర్మన్ సామంతుల సుబ్బారెడ్డి కాళ్లకి బలపం కట్టుకుని తిరుగుతున్నారు. మండల తెలుగుదేశంలో రాజకీయ పరిణతి చెందిన నాయకులు లేకపోవడంతో యర్రంరెడ్డి వేసే రాజకీయ ఎత్తులు, జిమ్మిక్కులను తట్టుకొనేందుకు తెలుగుదేశం నాయకులు నానా అవస్థలు పడుతున్నారు. ఒకరిద్దరు వున్నా ఇంటి ప్రక్కన వ్యక్తి అనో, లేక ఆర్థిక సహాయం అందించారని మరికొందరు మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడుతుండడంతో మండల తెలుగుదేశం పార్టీ పరిస్థితి చుక్కానిలేని నావలా తయారయ్యింది. సూరా శ్రీనివాసులురెడ్డి ఛేర్మన్ అభ్యర్థి కావడంతో తన పరిధిలోని 10 సెగ్మెంట్లలోని అభ్యర్థులు ఆర్థిక అవసరాలను తీరుస్తూ మండల తెలుగుదేశం పరువు పోకుండా కాపాడుతున్నారు. ఈసారి మాత్రం వవ్వేరు బ్యాంకుకు ఛేర్మన్ గిరి యువతరం నాయకులకు వచ్చే సూచనలు కన్పిస్తున్నాయి.

దొంగలపల్లి

5వ పేజీ కొరవ

రయ్యింది. హరిజనవాడ వద్ద వున్న పంక్చర్ షాపు వద్ద పోలీసులు రిపేరు చేయిస్తుండగా దొంగలు అక్కడకు సమీపంలోని రేవూరు వెంకటరెడ్డి ఇంట్లో పడి ఆయన కుమార్తె మెడలోని ఐదు సవర్ల బంగారు గొలుసు లాక్కెళ్లారు. కుటుంబ సభ్యులు వెంకటరెడ్డి, గోపిలను రాళ్లతో కొట్టి గాయపర్చారు. పోలీసులు, గ్రామస్తులు కలిసి వెతుకుతున్నా దొంగలు స్వైర విహారం చేయడం చర్చనీయాంశంగా మారింది. దొంగల మూలంగా గాయపడిన వారందరిసీ పోలీసులు చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు.



నెల్లూరులోని బాలాజీ వాచ్ కంపెనీ 15వ వార్షికోత్సవం సందర్భంగా ఎస్వీజిఎస్ కాలేజీలో చదివే పేద విద్యార్థులకు వాచీలు పంచుతున్న బాలాజీ గ్రూపు సంస్థల అధినేత వై.డీ.బాలాజీ.

అద్దంకి పద్య శాసనానికి 'సృజన' పట్టాభిషేకం!

'చరిత్ర' ఎవరికైనా తల్లి - చరిత్రను త్రోసిరాజనడం, మాతృద్రోహం. నిన్న లేనిది నేడు లేదు కదా? సాహిత్యంలో మాత్రం నిన్నటిదే స్వర్ణయుగం.

తెలుగులో ప్రథమ రచనగా నన్నె చోడుడి కుమార సంభవం వివాదం కొంత వ్యాప్తిలో వున్నా, ప్రస్ఫుటమైన ఆధారాలు మాత్రం నన్నయ మహాభారత రచనను మాత్రమే మొదటి రచనగా నిర్ధారించాయి (క్రీ.శ. 1042–1063).

తెలుగు శాసనాలు క్రీ.శ.9వ శతాబ్దికి ముందు వున్నప్పటికీ, తెలుగు పద్య శాసనాల ఘనత ప్రకారం జిల్లాకే (నెల్లూరు సీమకే) దక్కుతుంది. తెలుగులో మొట్ట మొదటి పద్య శాసనం అద్దంకిది. రెండవది కందుకూరు శాసనం, మూడవది ధర్మవరం శాసనం.

అద్దంకి శాసనం, అద్దంకిలోని ఓ ఇంటి పెరట్లో శీర్షం శిథిలమై లభించింది.

శాసనకాలం క్రీ.శ840–892 నాటిది. చాళుక్యరాజు గుణగ విజయాదిత్యుని సేనాని పండరంగడు (పంద్రంగడు) ఈ శాసనాన్ని వేయించాడు. ప్రస్తుతం చెన్నై మ్యూజియంలో వున్న అద్దంకి శాసనం తరువోజు పద్య పారమిది.

"పట్టంబు గట్టిన ప్రథమంబు నేఁడు
బలగర్వ మొప్పుంగ బైలేచిసేన
పట్టంబు గట్టించి ప్రభుపండరంగు
ఒంచిన, సామంత పదువతో బోయ
కొట్టములో పంద్రెందు గాని వేంగినాటి
గొల్చి యాత్రిభువనాంకుశబాణ నిల్చి
కట్టెపు దుర్గంబు గదుబయల్చేసి
కందుకూర్చెజవాద గావించె మెచ్చి"

క్రీ.శ. 1905లో అలెన్‌బట్టర్ వర్తు, వేణుగోపాలశెట్టి గార్లు ఈ శాసనాన్ని నెల్లూరు శాసన సంపుటిలో చేర్చి తెలుగు జాతికి మహోపకారమే చేశారు.

జయంతి రామయ్య పంతులు శాసన కాలాన్ని నిర్ధారించి ఈ శాసనంలో తరువోజ పద్యమున్నట్లు ప్రకటించారు. మల్లంపల్లి సోమశేఖరశర్మ, కొమర్రాజు లక్ష్మణరాజు, డా॥ దివాకర్లు ఈ శాసనంపై విపులంగా వ్యాసాలు రాశారు, విశ్లేషించారు.

డా॥ నేలటూరి వేంకటరమణయ్య, బూదరాజు రాధాకృష్ణ చక్కటి వ్యాఖ్యలు చేసి శాసన విశ్లేషణకు తోడ్పడ్డారు.

అద్దంకి శాసనం తొలి తెలుగు శాసనం కావడం వల్లే దీనికింత ప్రఖ్యాతి లభించింది. క్రీ.శ.848 నుంచి క్రీ.శ.850 సంవత్సరాలలోపు అద్దంకి, కందుకూరు, ధర్మవరం శాసనాలు వెలువడ్డాయి.

అద్దంకి పద్య శాసనం 1922లో చెన్నై మ్యూజియానికి చేరింది.

శాసనాలనే కాదు, చరిత్ర పాఠాలను కూడా మరచిపోతున్న ఈ కాలంలో మిత్రులు జి.ఎస్.ఎస్.దివాకర్‌దత్(అద్దంకి) స్పందించారు. అద్దంకి ఖ్యాతిని మరోసారి తెలుగు నేల విస్తరింపజేయాలని దీక్షవహించి అద్దంకి పద్య శాసన స్థాపనోపన్యాస కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంలోనే 'పండరంగని' అద్దంకి శాసనం పుస్తకాన్ని ప్రచురించారు.

నన్నయ పేరు చెబితే గోదావరి ఉప్పొంగుతుంది. రాజమహేంద్రి ఠీవిని ఒలక బోస్తుంది. పోతన పేరు చెబితే 'ఓరుగల్లు' కవాతు చేస్తుంది. కాకతి శౌర్య పటిమ శిరస్సెత్తుతుంది! ఇలాంటప్పుడు ఏ ప్రాంతపు గొప్పతనాన్ని ఆ ప్రాంతం వారు చాటుకోవాలి తప్పదు మరి? తిక్కన స్మారకాలు లేక 'పెన్న' బోసిపోయింది. తిక్కనను పట్టించుకోక 'విక్రమ సింహపురి' సిగ్గుతో తలవంచుకుంది. ఈ దౌర్భాగ్యం ఏ సీమకూ పట్టకూడదు. అందువల్లే

పుస్తక సమీక్ష

పండరంగని అద్దంకి పద్యశాసనం' (గ్రంథం)

ఎడిటర్

జిఎస్ఎస్ దత్, ఎస్‌బివి - అద్దంకి సమీక్షకుడు

పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

ప్రతులకు: గాడేపల్లి సీతారామమూర్తి, 32-103, శశాంక నిలయం, విశ్వభారతిరోడ్, వాసవీనగర్, అద్దంకి, ప్రకాశం జిల్లా - 523 201.

పుటలు: 72 మూల్యం: అమూల్యం

దత్తు ప్రయత్నాన్ని శ్లాఘిస్తున్నాను. అభినందిస్తున్నాను.

అద్దంకి పద్య శాసనం (తరువోజ) చెన్నై మ్యూజియానికి చేరినప్పటికీ చెన్నై మ్యూజియం క్యురేటర్ ఆర్.బాలసుబ్రమణియన్ సహకారంతో శిల్పి సెల్వరాజన్ ద్వారా 'శిలా శాసనాన్ని' చెక్కించి దత్ అద్దంకిలో ప్రతిష్ఠించారు. ఈ కృషి అనన్య సామాన్యమూ, అజరామరమూనూ. తెలుగు సంస్కృతిని కాపాడిన ఘనత దత్ గారికి వారి మిత్రులకూ దక్కుతుంది.

ఈ పద్య శాసనంపై సుదీర్ఘమైన విశ్లేషణలు 18 వున్నా స్థలాభావం వల్ల వాటిని విశ్లేషించడం వీలుపడలేదు.

ఈ పుస్తకాన్ని ప్రముఖ భాషా పరిశోధకులు బూదరాజు రాధాకృష్ణ (ప్రకాశం జిల్లా)కు అంకితమివ్వడం స్వాభిమానమే అయినా ముదావహం. దత్ శ్రమకు ఈ పుస్తకం ద్వారా ఓ విశిష్టమైన ఖ్యాతిదక్కింది. అందుకు వారికి నా అభినందనలు! శుభాకాంక్షలు కూడా!!

సినిమా

స్నేహ రౌడీయిజం

నటి స్నేహ ఇప్పుడిప్పుడే తెలుగు, తమిళ రంగాల్లో నిలదొక్కుకొంటున్నది. అయితే స్నేహకు తలబిరుసు ఎక్కువంటుంటారు ఆమె గూర్చి తెలిసిన వాళ్లు. ఈ మధ్య చెన్నై వడపళనిలోని ఒక హోటల్‌లో యాడ్ ఏజన్సీ యజమానితో స్నేహ గొడవ పడిందట. వీరావేశంతో ఊగిపోతూ అతగాడిని కొట్టిందట. అయితే స్నేహ మంచి పనే చేసిందని డేరింగ్ గాళ్ కాబట్టి అతడికి బుద్ధి చెప్పిం

యాడ్ ఏజన్సీ నిర్వాహకునిపై దాడి

దని ఆమె మద్దతుదారులు అంటుంటే; స్నేహ తాగి గొడవ చేసిందని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు.

ఆస్కార్ వచ్చినా అందాలు ప్రదర్శించాల్సిందే!

ఆస్కార్ అవార్డు అందుకొన్న తారలైనా సరే ప్రముఖ దర్శకుల చిత్రాల్లో నటించాలనుకొన్నపుడు అందాల ప్రదర్శన చేయక తప్పదంటోంది హాలీవుడ్ యాక్షన్ స్టార్ హేలిబెర్రి. స్వార్డ్‌ఫిష్ చిత్రంలో నేను నగ్నంగా ఎక్స్‌పోజ్ చేస్తూ కనిపించాల్సిన పనిలేదు. కానీ నిర్మాత, దర్శకుడు పట్టుబట్టారు. తర్వాత మాన్‌స్టర్స్ బాల్ షూటింగ్‌లో స్వార్డ్‌ఫిష్‌లో సెక్సీగా నటించావు గనుక మా చిత్రంలో కూడా కొన్ని సన్నివేశాల్లో నగ్నంగా కనిపించాలని చిత్ర దర్శకుడు వాదించాడు. నటనలో జీవించవచ్చు కానీ, నగ్నంగా నటించడం కంటే నీచత్వం మరొకటి లేదు. కాని వేషం

తొరవ 11వ పేజీలో

'యోగా'నందం

జయం చిత్రంతో తెలుగులో విజయ పతాక ఎగుర వేసిన తర్వాత వరుసగా ప్లాపులు చవి చూసిన హీరోయిన్ సదా కొన్నాళ్లు మానసికంగా డిస్టర్బ్ అయ్యింది. అయితే అపరిచితుడు విజయం తనలో ఎక్కడలేని ఉత్సాహం నింపిందట. ముస్లిం అయిన సదాఫ్‌ను దర్శకుడు తేజ, సదాగా మార్చాడు. ముస్లిం

సదా సంతోషం

అయినా బొట్టు పెడితే ఎవ్వరూ సదాని ముస్లిం అనుకోరు. హిందూ పురాణాలను తీరిక వేళల్లో ఆకళింపు చేసుకొనే సదా యోగాపై దృష్టి నిలిపింది. యోగా బ్రహ్మాండమైన టానిక్ అనీ, మతాలకు అతీతంగా భారతీయ జీవన విధానంలో యోగా

తొరవ 11వ పేజీలో



'భామాకలాపం'లో ఆదిత్య టీమ్, పూజా భారతి

ఈ పెళ్లి పెటాకులేనా?

సినీ రంగంలో ప్రేమ వివాహాలు చేసుకొనే నటీనటుల కాపురాలు సవ్యంగా సాగితే వార్త అవుతుంది తప్ప; విడిపోతే అది వార్త కానే కాదనాలి. గత ఏడాది అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్న హీరో సుమంత్, హీరోయిన్ కీర్తిరెడ్డిలు విడిపోవాలనుకొంటున్నట్లుగా వున్న వార్త ఫిల్మ్ నగర్‌లో తెగ వినపడుతుంది. వీరిద్దరిదీ కులాంతర వివాహం. కీర్తిరెడ్డి అమెరికాలో పెరిగింది. సుమంత్ ఇక్కడే పుట్టి పెరిగాడు.

సుమంత్ - కీర్తి బంధం

వీరిద్దరి మధ్య ఆర్థిక పరమైన భేదాభిప్రాయాలు చోటు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. కీర్తి రెడ్డి దేశంలోని ప్రముఖ నగరాల్లో బ్యూటీ పార్లర్లు ప్రారంభించాలని ప్లాన్ చేయగా అందుకు సుమంత్ అంగీకరించలేదని తెలుస్తోంది. దీంతో మనస్థాపానానికి గురై – కీర్తిరెడ్డి అమెరికా వెళ్లిపోయిందంటున్నారు. ఇద్దర్నీ కలపడానికి ఇరు ప్రక్కల పెద్దలెవరూ ప్రయత్నించడం లేదని వినికిడి. బహుశా వీరి స్పర్థలు విడాకుల వరకు దారితీసినా ఆశ్చర్యపోనక్కర్లేదంటున్నారు.

నిశ్శబ్దంగా షూటింగులు

హైదరాబాద్‌లో పెద్ద చిత్రాల షూటింగులన్నీ ప్రస్తుతం నిశ్శబ్దంగా జరుగుతున్నాయి. ఇదివరకైతే చిత్రం ప్రోగ్రెస్ అంటూ ప్రెస్‌మీట్స్ జరిపేవారు. ఇప్పుడు కేవలం బులిటిన్స్, చిత్రాల తాలూకా ఫోటోల సిడిలు పత్రికలకు పంపుతున్నారు. ఈ జాగ్రత్తలు ఎందుకంటే చిత్రాల సీన్స్, స్టోరీలైన్స్ బయటకు వెళ్లిపోతాయని భయమట. ఇక పవన్‌కళ్యాణ్, మోహన్‌బాబు లాంటి వాళ్లైతే ఎంట్రన్స్‌లోనే 'నో ఎంట్రీ' బోర్డులు పెట్టి మరీ షూటింగులు జరుపుతున్నారు. యూనిట్ సభ్యులకు ఐడెంటిటీ కార్డులు జారీ చేసి వాళ్లనిమాత్రం అనుమతిస్తుంటారు. ఈ పరిస్థితుల్లో మీడియా వాళ్లు చెప్పింది రాసుకోవడం తప్ప తెలిసింది రాసే పరిస్థితి లేకుండా పోతున్నది.

కార్పొరేట్‌లో ఐటమ్ గాళ్

మాధుర్ భండార్కర్ రూపొందించబోతున్న చిత్రం 'కార్పొరేట్'లో బిపాసబసు ప్రధాన పాత్ర పోషించబోతోంది. బాలీవుడ్‌లో ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్న పాయల్ రోహత్గీ కూడా ఇందులో నటించ

తొరవ 11వ పేజీలో

నిషాలో త్రిష

సన్నగా పొడుగ్గా నాజూకుగా వుండే హీరోయిన్ త్రిషకు యువ ప్రేక్షకుల్లో మంచి డిమాండ్ వుంది. అందుకే ఆమె తన పారితోషికం 75లక్షలకు పెంచేసినా నిర్మాతలు త్రిష డేట్స్ కోసం క్యూలో నిలిచి వుంటున్నారు. పారితోషికం విషయంలో రికార్డును నెలకొల్పిన త్రిష తీర్థం పుచ్చుకోవడంలోనూ ఘనాపాటిగా పేరు గాంచింది. త్రిష షూటింగుల సమయంలో ఆహార పదార్థాలు

మానుకొంటే మంచిది

తక్కువగా తింటుందట. సీసాల కొద్దీ ద్రవ పదార్థాన్ని మాత్రం ప్రొడక్షన్ వాళ్లు తెప్పించి వాటర్ బ్యాగులో పోస్తుంటే తెగ తాగేస్తుందట. అంత చిన్నపొట్టలో అంత ద్రవం ఎలా పడుతుందన్నది ఆమె స్టామినా తెలిసినవారికి అర్థంకాని విషయం. తీర్థం అతిగా తీసుకోవడం వల్లే – త్రిష ఆ మధ్య అర్ధరాత్రి చెన్నై బీచ్ వద్ద స్నేహితులతో కలిసి న్యూసెన్స్ చేస్తోంటే – పోలీసులు వార్నింగ్ ఇచ్చి వదిలేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ సంఘటన జరిగాక కూడా త్రిషలో మార్పు లేదంటున్నారు. తీర్థంపై తనకున్న మక్కువను త్రిష వదులుకోలేక పోతుందం టున్నారు.

ఇమేజా... అదేంటి!

హీరోయిన్స్‌కు ఇమేజ్ అనేది ఉత్తుత్తి ప్రచారమంటుంది అటు హీరోయిన్‌గా ఇటు వ్యాంప్‌గా నటిస్తున్న అభినయశ్రీ. ఫలానా పాత్ర చేస్తే గౌరవమనీ, ఫలానా పాత్ర చేస్తే ఇమేజ్

తొరవ 11వ పేజీలో

బాత్రూం అభిమానిని

ఒక వ్యక్తి పాటించే పరిశుభ్రతను అంచనా వెయ్యటానికి, శుభ్రతపట్ల వారు చూపే శ్రద్ధ తెలుసుకోవాలంటే వారి బాత్రూంలు చూస్తే సరిపోతుందంటుంది రవీనాటాండన్. టవల్‌కు చేతులు తుడిచే అలవాటు మహాచెడ్డది. నేను బాత్రూంలోనే ఎక్కువ సమయం గడుపుతాను. షవర్‌బాత్ అంటే కూడా ఇష్టం. టబ్‌లో

రవీనా

పడుకొని సంగీతం వింటూ వైన్ కానీ, జ్యూస్ కానీ తాగుతూ ఎంజాయ్ చేయవచ్చు. బాత్రూం శారీరక, మానసిక అలసటను పోగొట్టి టోటల్ రిలీఫ్ ఇచ్చేదిగా వుండాలి. బాత్రూం ఎప్పుడూ నీట్‌గా సువాసనలతో వుండాలన్నది మొదటి సూత్రం అంటుంది రవీనా. అయితే ఈ పద్ధతులు పాటిద్దామా?

పద్మాలయ దివాలా

పద్మాలయా స్టూడియోకు చెందిన కొన్ని ఆస్తుల్ని జీ టెలి ఫిలిమ్స్ వారు జప్తు చేసినా, ఈ వ్యవహారంలో కృష్ణ కుమారులైన మహేష్‌బాబు, రమేష్‌బాబు తండ్రికి బాసటగా నిలవలేదంటున్నారు. పద్మాలయా, జీ టెలి ఫిలిమ్స్ భాగస్వామ్యంలో పలు టెలి సీరియళ్లు తీశారు. రెండు సంస్థలు సంయుక్తంగా చేసిన వ్యాపారంలో పద్మాలయా తమను మోసం చేసిందంటూ జీ టెలి ఫిలిమ్స్, పద్మాలయా ఆస్తుల్ని జప్తు చేసుకొంది. ఇది కృష్ణ పరువుకు సంబంధించిన అంశం అయినప్పటికీ తండ్రి పరపును కాపాడటం కోసం పద్మాలయా బకాయిలను తీర్చడానికి రమేష్, మహేష్‌లు ప్రయత్నించకుండా తమకు సంబంధంలేని విషయంగా పరిగణించారు. దీనికి కృష్ణ ద్వితీయ కళత్రం విజయనిర్మల కారణమంటున్నారు. అయితే పద్మాలయా సంస్థ తిరిగి పూర్వ వైభవం పొందటం కష్టమనే భావనలోనే తండ్రికి మహేష్‌బాబు చేయూత నివ్వలేదనేది మరో వాదన. తండ్రి తన ద్వితీయ కళత్రాన్ని నెత్తికెక్కించుకోవడాన్ని సొంత బిడ్డలెవరు భరిస్తారు చెప్పండి?

అల్లరి పిడుగు అల్లరి పాలయ్యాడు

"అల్లరి పిడుగు" చిత్రానికి సంబంధించిన కథ పరుచూరి బ్రదర్స్ వ్రాశారు. అంతా పాత ధోరణిలో సాగింది.

మేజర్ జనరల్ చక్రవర్తికి, రంజిత్‌కుమార్, గిరి అనే ఇద్దరు కుమారులున్నారు. రంజిత్‌కుమార్ చిన్నప్పటి నుంచి బుద్ధిమంతుడుగా ప్రవర్తిస్తుంటాడు. గిరి చదువు మీద శ్రద్ధ చూపకుండా అల్లరిగా ఆకతాయిగా తిరుగుతుంటాడు. అయితే అతను సమాజం పట్ల నేర్పుగా వ్యవహరిస్తాడు. ధాలెంజ్ అంటూ తిరిగే అతను అందరికీ నచ్చుతాడు. అందరూ అతన్ని మెచ్చుకుంటారు. అందుకు కారణం అతను అందరికీ అండదండగా వుంటాడు. పాపిమాం అన్నవారి పట్ల అడుగులో అడుగు వేసి ముందుగా నిలిచి ఆదుకుంటాడు. కన్నీటిని కార్చే వారిని చేరదీసి చిరునవ్వుల్ని పండిస్తాడు. ఎవరు మానవత్వానికి తలవంచుతారో, మానవత్వాన్ని తోటి వారికి పంచాలని

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరుగోపాలరావు

ప్రయత్నిస్తారో వారికి ప్రాణాలు పంచిస్తాడు. అవినీతిపరుల గుండెల్లో అగ్గిపిడుగై శతఘ్నిలా పేలుతాడు. అతనే మూగవోయిన మనసులను మేల్కొలిపే సుస్వరంలా ప్రకాశిస్తాడు. అతనికి చదువు అంటకుంటే ఏమిటంట, మానవత్వాన్ని అన్ని కోణాల నుంచి విలువలు గట్టిగా అంటగట్టాడు. ఆ మహా మనిషి బరువైన అనుభవాల చరిత్ర ఈ చిత్రానికి ప్రాణం. సమాజంలో మంచి మనిషి ఉనికికి కారణంగా ప్రజ్వలించి అల్లరి పిడుగుగా విస్తరించిన గిరి పాత్రను బాలకృష్ణ సమర్థవంతంగా పోషించాడు. రంజిత్‌కుమార్ పాత్రను కూడా ఆయనే పోషించాడు. ఈ రెండు పాత్రల్లో నటనా పరంగా తన మకుటాన్ని చాటుకున్నాడు. ఫైట్స్ గగుర్పొడిచే విధంగా చేశాడు. ఇక ఇద్దరు హీరోయిన్స్ కత్రినా కైఫ్, చార్మిలతో పాటలలో చురుగ్గా కనిపించారు. ఈ ఆటలను, ఫైట్స్‌ను ఫోటోగ్రాఫర్ అజయ్ విన్సెంట్ జేజేమానంగా చిత్రీకరించాడు.

మేజర్ జనరల్ చక్రవర్తిని (ముఖేష్ రుషి) పాకిస్తాన్ వారు యుద్ధ ఖైదీగా బంధించారని అనుమానిస్తారు. కాని అతన్ని పాకిస్తాన్ వారు బంధించలేదని, అతని విరోధులు అతనిపై హత్యా నేరం మోపి జైలు పాలు చేశారని తెలుసుకున్న అతని ఇద్దరు కొడుకులు రంజిత్‌కుమార్, గిరి పరిశోధించి అసలు నేరస్తులను పట్టుకొని హతమారుస్తారు. తమ తండ్రిని రక్షించుకొంటారు. ఎందుకూ పనికిరాడు అనుకున్న గిరి తనను రక్షించినందుకు

తొరవ 11వ పేజీలో

తల్లి పాత్ర గొప్పది

నిన్నటితరం హీరోయిన్స్ తల్లి పాత్రలు చేయడానికి అభ్యంతరం చెప్తుంటారు. కాని చిరుదరహాసిని సుహాసిని మాత్రం వీళ్ల నిర్ణయం పట్ల అభ్యంతరం చెబుతూ వుంది. ఈ భావనే చాలా వికారమైంది. నిజ జీవితంలో తల్లికి లభించే గౌరవం ఎంత గొప్పగా వుంటుందో సినిమాల్లోనూ తల్లి పాత్రకు అంతే గౌరవం వుంటుందంది. ఒక దశలో మా చిన్నాన్నకు తల్లిగా నటిస్తారా? అనడిగారు. ఎందువల్లో ఈ ప్రాజెక్ట్ ఆ తర్వాత వర్కవుట్ కాలేదు. నేను తల్లి పాత్రల్లో నటించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. నిజానికి నా పిల్లలు చిన్నవాళ్లే. అయినా సరే నాకంటే వయసులో పెద్దవాళ్లయిన హీరోలకు తల్లిగా నటిస్తానంటుంది సుహాసిని.

CAR ZONE
మీ కార్లకు కావాల్సిన A to Z ఎక్స్‌ట్రా ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film, ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సహా మైన ధరలకే లభించును.
Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303

వారఫలాలు

తేది 22-10-2005 నుంచి 28-10-2005 వరకు మీనంలో రాహువు; మేషంలో వక్ర కుజుడు; కర్కాటకంలో శని; కన్యలో కేతువు; తులలో రవి, గురు, బుధులు; వృశ్చికంలో శుక్రుడు. 25తేది నుంచి బుధుడు; మిథున, కర్కాట, సింహ రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

మంచి సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకొని ఆర్థికంగా పెరుగుదలకు ప్రయత్నాలు చేస్తారు. బంధువర్గంతో విభేదాలుంటాయి. వృత్తి, వ్యాపార, ఉద్యోగ వర్గాలకు రాబడి బాగుంటుంది. బంధు ముఖ్యులలో ఒకరికి అనారోగ్యం కల్గుతుంది. శుభకార్య ప్రయత్నాలలో జాప్యం జరుగుతుంది. ప్రయాణాలు అనుకోకుండా తగులుతాయి. పెండింగ్ కేసులు యథాతథంగా వుంటాయి. వస్తు నష్టం, రిపేర్లు వుంటాయి. అధికార వర్గం సహకారం వల్ల ఆర్థికంగా బలపడతారు. విద్యా కృషి బాగుంటుంది. రుణాలు ఇవ్వడం, పెద్ద మొత్తాలలో పెట్టుబడులు పెట్టవద్దు. నరాలు, కండరాల బాధలుంటాయి.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

అనుకున్న పనులు నిదానంగా జరిగినా ప్రయోజనాలకు భంగం కలుగదు. అధికారుల అనుకూలత బాగుంటుంది. చిన్న చిన్న సమస్యలు వచ్చినా మీదే పైచేయి అవుతుంది. ఆహ్వానాలు అందుతాయి. దూర ప్రయాణాలుంటాయి. బాధ్యతల పెరుగుదల వల్ల తీరిక వుండదు. ఆదాయం పెరుగుతుంది. బంధు ముఖ్యులకు ఆరోగ్యం సరిగా వుండదు. కొత్త వుద్యోగాలకై ప్రయత్నాలు జరుగుతాయి. వారాంతంలో కొంత అనవసర ఖర్చులుంటాయి. వ్యాపార, వృత్తి అవకాశాలుంటాయి. ప్రముఖులతో పరిచయాలుంటాయి. విద్యా ప్రగతి బాగుంటుంది.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థిక స్థితి ఆశించినంత తృప్తికరంగా వుండదు. సన్నిహితుల వల్ల వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులుంటాయి. రావలసిన బాకీలు అందవు. ఉద్యోగపరంగా అధికారుల అనుకూలత బాగుంటుంది. పలుకుబడి, గౌరవాలకు లోపం రాదు. ప్రత్యర్థి వర్గాల వల్ల బాధలుంటాయి. అనుకున్న పనులు ఆటంకాలతో కొనసాగుతాయి. అప్పుడప్పుడు వత్తిడి వుంటుంది. హఠాత్తుగా ప్రయాణాలుంటాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. పెట్టుబడి అవకాశాలు బాగుంటాయి. కుటుంబ వ్యవహారాలలో, కేసులలో రాజీ జరిగే అవకాశం వుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

మనకంటే తక్కువవారితో తగాదాలు వస్తాయి. ఉదర కోశ రుగ్మతలు బాధిస్తాయి. పనులు మెలికబడుతూ సాగుతాయి. వత్తిడి వుంటుంది. ఆదాయం సంతృప్తికరంగా వుంటుంది. ఉద్యోగ, వృత్తి, వ్యాపార నిర్వహణలో ఇతరులతో ఇబ్బందులుంటాయి. రావలసిన బాకీలు కొంత మేరకు పొందుతారు. అధికారపరమైన వత్తిడులు, శ్రమ ఎక్కువగా వుంటుంది. అనుకోని ప్రయాణాలు జరగడం, వారం మధ్యలో శుభవార్తలుంటాయి. శుభకార్యాలు ఖరారవుతాయి. భూములు, స్థలాలు, యంత్రాల వంటివి కొనే అవకాశముంది. విద్యా ప్రగతి బాగుంటుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

అనుకున్న పనులకు ప్రతిబంధకాలతో ఆలస్యమౌతాయి. ఆదాయానికి తగ్గట్టుగా ఆశించని ఖర్చులుంటాయి. సన్నిహితులు, కుటుంబ సభ్యులు మీ నిర్ణయాలను వ్యతిరేకిస్తారు. ఆర్థికాభివృద్ధి ప్రయత్నాలు బాగా చేస్తారు కాని అవకాశాలు అందకుండా పోతాయి. అధికారుల వల్ల పని భారం పెరుగుతుంది. ఉద్యోగ ప్రయత్నాలకు మంచి అవకాశాలు ప్రారంభమవుతాయి. కుటుంబ సభ్యులలో ఒకరికి ఆరోగ్యం సరిగా వుండదు. స్థిరాస్తుల పెంపుకు ఆలోచనలు చేస్తారు. విద్యా ప్రగతి బాగుంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

వృత్తి, వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. సన్నిహితులు, బంధువులతో విభేదాలు సర్దుబాటవుతాయి. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా వుండాలి. గాయాలు, రిపేర్లుంటాయి. నరాలు, కండరాల నొప్పులుంటాయి. ఎక్కువ వత్తిడికి లోనవుతారు. శుభకార్య ప్రయత్నాలకు అనుకూలం కాదు. ఉద్యోగ ప్రయత్నాలు, స్థిరాస్తుల క్రయవిక్రయాలు ఆలస్యమవుతాయి. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. అధికారుల చేష్టల వల్ల ఉద్యోగులకు అసంతృప్తి వుంటుంది. ప్రయాణాలు అనుకూలించవు. విద్యార్థులకు శ్రద్ధ తగ్గుతుంది.

పంచాంగం

గురుమౌఢ్యమి జరుగుతున్నది.

అక్టోబరు తిథులు

ఆశ్వయుజ కృష్ణపక్ష

22 శని పంచమి సా.3.24 గం.ల వరకు
23 ఆది షష్టి సా.4.30 గం.ల వరకు
24 సోమ సప్తమి సా.5.52గం.లవరకు
25 మంగళ అష్టమి రా.7.44గం.లవరకు
26 బుధ నవమి రా.9.48గం.ల వరకు
27 గురు దశమి రా.11.58గం.ల వరకు
28 శుక్ర ఏకాదశి రా.2.00గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

మీ పనుల వల్ల కొందరి మనస్సు కష్టపడుతుంది. అధికార వర్గ అనుకూలత బాగుండి పనులు పూర్తి చేసుకొంటారు. ఆర్థిక స్థితి తృప్తికరంగా వుంటుంది. వ్యాపార పెట్టుబడులకు అవకాశాలు లభిస్తాయి. స్థిరాస్తులు, షేర్ల వల్ల లాభాలుంటాయి. రావలసిన బాకీలు కొంతమేరకు పొందుతారు. ఇతరులకు సహాయపడే పనులు చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలించే అవకాశముంది. పెళ్లి ప్రయత్నాలలో, కేసుల విషయాలలో అనుకూల వార్తలు వింటారు. దైవక్షేత్ర సందర్శనం వుంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది. పెద్దల పరిచయాలుంటాయి.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మీరు, మీ కుటుంబ సభ్యులు అనారోగ్య బాధలు పడే అవకాశాలుంటాయి. ఆదాయం సరిగా వుండదు. వృత్తి, వ్యాపారాలు బాగున్నట్లుగా కన్పడుతాయి. అవసరాలకు డబ్బు సమకూరి పనులు జరిగిపోతాయి. అధికారుల వల్ల ఇబ్బందులు, సమస్యలు కల్గుతాయి. వస్తు నష్టం, డబ్బు నష్టం జరుగుతుంది. పరోక్షంగా విమర్శలకు అపనిందలకు లోనవుతారు. విద్యార్థులకు తగినంతగా కృషి వుండదు. ఉద్యోగ ప్రయత్నాలు, పెళ్లి ప్రయత్నాలు సఫలం కావు. వ్యాపారాభివృద్ధికి చేసే అవకాశాలు అందకపోవచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. ఇతరులతో ఉన్న మనస్పర్థలు, కేసులు పరిష్కారం కావు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలోని వారికి ఆదాయం సరిగా వుండదు. అనవసర ఖర్చులు ఎక్కువగా వుంటాయి. అనుకున్న పనులకు ప్రతిబంధకాలుంటాయి. ఇంటి రిపేర్లు, వాహన, వస్తు రిపేర్లు ఏర్పడుతాయి. పెళ్లి ప్రయత్నాలు, క్రయవిక్రయ ప్రయత్నాలు అనుకూలించవు. ఆరోగ్యం సరిగా వుండదు. కండర, ఉదరకోశ రుగ్మతలుంటాయి. ఆర్థిక వ్యవహారాలలో సన్నిహితుల వల్ల సమస్యలుంటాయి. ఉద్యోగులకు అధికారుల అనుకూలత, పలుకుబడి బాగుంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఉద్యోగ, వ్యాపార, ఆస్తిపరమైన పనులు అనుకూలంగా వుంటాయి. అధికారుల సహకారం వుద్యోగులకుండి ప్రభుత్వం నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందుతారు. వాహన, గృహ రిపేర్లుంటాయి. శరీరస్థ, శ్వాసకోశ రుగ్మతలుంటాయి. వ్యాపారప్రారంభప్రయత్నాలు ఫలిస్తాయి. కేసులు, వ్యవహారాలు మీకు అనుకూలం. స్థలమార్పులు, కొత్త ఉపాధి అవకాశాలు వస్తాయి. శుభ కార్యాలు నిర్ణయమయ్యే సూచనలున్నాయి. అనుకోని ఆదాయం, డిపాజిట్లు, పేర్లపై లాభాలుంటాయి. విద్యాభివృద్ధి వుంటుంది. అల్పాలతో తగాదాలు రాకుండా చూసుకోవాలి.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆర్థిక స్థితి బాగుండి అన్ని రంగాలవారికి ఆదాయం సంతృప్తికరంగా వుంటుంది. ఉదరకోశ రుగ్మతలుంటాయి. ఒకటి రెండు అనుకోని ఖర్చులు పైనబడతాయి. ఉద్యోగ, వ్యవహారాలలో సహచరులతో విభేదాలుంటాయి. వ్యాపారాభివృద్ధికి అవకాశాలు అంది వస్తాయి. పెండింగ్‌లో వున్న పనులు కదులుతాయి. అనుకోని ప్రయాణాలు, ఇతరులకు సహాయపడటం జరుగుతుంది. కొత్త వస్తువులు, యంత్రాలు, వాహనాలు కొంటారు. దైవకార్యాలలోగాని, శుభకార్యాలలోగాని పాల్గొంటారు. విద్యావృద్ధి ప్రయత్నాలు బాగుంటాయి.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థిక వత్తిడులు ఎక్కువగా వుంటాయి. చెల్లింపులు జరుపుతారు. ఆదాయం సామాన్యంగా వుంటుంది. ఉద్యోగ నిర్వహణలో వత్తిడులు పెరిగి సంక్షోభంలో కూరుకొంటారు. వ్యాపారాభివృద్ధికి అవకాశాలు చేజారుతాయి. కేసులు వాయిదా కోరడం మంచిది. నరాలు, కండరాల బాధలుంటాయి. అనుకున్న పనులకు ఆటంకాలు ఏర్పడి మనస్తిమితముండదు. ఉద్యోగ ప్రయోజనముండదు. విద్యార్థులకు శ్రద్ధ తగ్గుతుంది. ఏ జీవన రంగానికి చెందిన వారికైనా అధికారపరమైన చిక్కులుంటాయి జాగ్రత్త అవసరం.

జనవాణి

3వ పేజీ కొరవ

సంపాదకీయాలు బాగున్నాయి

'జమీన్‌రైతు'లో ఆసక్తికరమైన వార్తలే కాదు; సంపాదకీయాలు కూడా విశ్లేషణాత్మకంగా వున్నాయి. అక్టోబరు 7తేది సంచికలోని 'గతి తప్పిన విదేశాంగ నీతి' సంపాదకీయం చక్కగా వుంది. స్థానిక విషయాలే గాక అంతర్జాతీయ విషయాలపై సంపాదకీయాలు ఎక్కువగా వ్రాస్తుంటే సామాన్య పాఠకులకు అన్ని విషయాలు తెలుస్తాయి. మునిసిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం ఓటమి సమీక్షిస్తూ వ్రాసిన సంపాదకీయం బాగుంది. మీకు నా అభినందనలు.

కావలి — వి.వి.నరసింహాచార్యులు

మూఢత్వానికి బలైన దళిత మహిళ

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం మాందాపురం గ్రామంలో దళిత మహిళ మారేపల్లి జంగమ్మ, జంగయ్య అనే వ్యక్తిని చేతబడి చేసిందని సదిపీధిలో స్నానానికి కట్టే కొట్టారు. ఆ దెబ్బలకు తట్టుకోలేక ఆమె అక్కడికక్కడే మరణించింది. ఆ తర్వాత జంగమ్మ శవాన్ని దహనం చేశారు. ఇదంతా ఒక గంటలోనే జరిగింది. మన రాజ్యాంగంలో అధికరణ 17 ద్వారా అస్పృశ్యత నివారించబడిందని, భారత శిక్షాస్మృతి చట్టం 1860, పౌర హక్కుల పరిరక్షణ చట్టం, ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ చట్టంలోని సెక్షన్‌లో దళితులకు రక్షణ కల్పించారు. కాని వాస్తవానికి వచ్చేసరికి విఫలమవుతున్నారు. రాష్ట్రంలో మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు గట్టి కృషి చేయాలి.

నెల్లూరు — వి.అరుణాచలం

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

బలి నిషేధానికి కృషించిన జైనస్వాముల వారికి వందనములు.

ఉరిశిక్ష

పొదలకూరు పంచాయతీ ఉపాధ్యక్షులు కొల్లి లక్ష్మయ్యను 20.7.55 తేది పట్టపగలు మిట్ట మధ్యాహ్నం హత్య జేసిన నట్టం బలరామయ్యకు 19తేది మన సెషన్సు జడ్జి వెంకటప్ప గారు ఉరిశిక్ష విధించారు.

అవి - ఇవి

కల్తీ - జుల్మానాలు:- నారాయణరెడ్డి, దండు సుబ్బమ్మ పాలల్లో నీళ్లు కల్తీ జేసిన నేరానికి రూ.100లు జుల్మానా బడింది.

గ్రామోద్యోగుల సంఘం:- తాలూకా గ్రామోద్యోగీయులు 2తేది నాయుడుపేటలో కూడి తాలూకా కార్యవర్గాన్ని యెన్నుకొనుట మున్నగు కార్యక్రమం జరిగింది. కార్యదర్శి వల్లూరు దశరథరామయ్య గారు ఈ కార్య భారవహుడు.

— విమర్శకుడు

శిక్ష కంటే సంస్కరణ ఉత్తమం

నెల్లూరు పురపాలక సంఘం వారు స్థాపించిన బాల నేరస్తుల రక్షణ నివాస గృహమునకు సహకార, న్యాయ శాఖల మంత్రి డి.సంజీవయ్యగారు ఈ నెల 16తేది సాయంత్రం 5గంటలకు ప్రారంభోత్సవం జేశారు. సభకు జిల్లా జడ్జి ఎం.వెంకటప్ప గారు అధ్యక్షత వహించారు. మొదట బాల నేరస్తుల కోర్టు సభ్యులు కొట్రా ఆదిశేషయ్య, శ్రీమతి పి.ఆదిలక్ష్మమ్మ, అన్నపూర్ణమ్మ, మిస్ విమల గారలు మంత్రి గారికి పరిచయం చేయబడిరి.

సంజీవయ్య గారు తన ప్రారంభోపన్యాసంలో, మంచీ - చెడు విచక్షణ తెలియక నేరాలు జేసే బాలురకు రక్షణ గృహాన్ని నిర్మించిన నెల్లూరు పురపాలక సంఘాన్ని అభినందించారు. పట్టణాలలో తల్లితండ్రుల అజాగ్రత్త వల్ల బాలురు బయట తిరుగుతూ నేరాల కలవాటు పడతారని, వారిని నిత్య జీవితంలో అలవాటు పడ్డ దొంగల చెంత జైళ్లలో బంధించడం న్యాయం కాదని, బాల నేరస్తులను శిక్షించే దానికంటే సంస్కరించడం మంచి విధానమని, అందుకు యిలాంటి రక్షణ గృహాలు గొప్ప ఉపయోగమని జెప్పారు. బాలురకు మంచి నడవడికను చిన్నతనం నుంచి నేర్పించాలని ఆ బాధ్యత తల్లితండ్రుల దేనని జెప్పారు. సత్ప్రవర్తన ప్రాధాన్యతను వివరిస్తూ, ఏ దేశంలోనైతే సత్ప్రవర్తన గల పౌరులుంటారో ఆ దేశం కీర్తిప్రతిష్టలు యినుమడిస్తాయని వుద్బోధించారు. ఈ బాల నేరస్తుల రక్షణ గృహం సత్సంకల్పాన్ని నెరవేర్చుటకు పుర జనులందరూ తోడ్పడాలని, ఈ రక్షణ గృహం దినదిన ప్రవర్ధమానం గావాలని ఆశీర్వదించారు.

ఛైర్మన్ ఏ.సి.సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ సంఘాలు ఈ కార్యానికి పూనుకోవలసి యుండినదని, కాని ఎవ్వరూ పూనుకోలేదని, అందువల్ల సంబంధం లేకపోయినా మునిసిపాలిటీ ఆ బాధ్యత తీసుకోవలసి వచ్చిందనీ అందుకు పుర జనులెవ్వరూ దురభిప్రాయ పడకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రొబేషన్ ఆఫీసర్ కూడా మాట్లాడారు. సుబ్బారెడ్డి గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

పంజాబు గవర్నర్‌గా త్రివేది?

ఫజలాలీ కమిషన్ సూచనల ప్రకారం పంజాబు, పెప్సూ, హిమాచలప్రదేశ్‌లను కలిపి పంజాబు రాష్ట్రంగా నిర్మాణం గావించేది ఖాయమైతే, ఆ రాష్ట్రాన్ని రాష్ట్రపతి పాలనకు వదలాలని పంజాబు మంత్రి వర్గం సూచించిందని ఈ సూచనను కేంద్రం ఆమోదించేట్లయితే, యిదివరలో పంజాబు గవర్నర్‌గా పనిజేసిన ఆంధ్ర గవర్నరు త్రివేది గారు గవర్నరుగా నియమింపబడవచ్చునని ఒక వార్త.

జమీన్‌రైతు

వెంకటరమణ విలాస్ మిద్దెపై, పాగాతోట, నెల్లూరు. ఫోన్: 2327354

చందా

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ.850లు
చందా ఎం.ఓ/డిడి ద్వారా మాత్రమే పంపండి చెక్కులు స్వీకరించబడవు

అంటువ్యాధులు

4వ పేజీ కొరవ

ట్యాంకులు శుభ్రపరిచే చర్యలేవీ చేపట్టలేదు. కప్పులు లేని ట్యాంకుల్లో కోతులు, కాకులు పడిపోతున్నా పట్టించుకోవడం లేదు. బాలాజీనగర్, ఎన్టీఆర్‌నగర్‌లలో కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు కంపు కొడుతున్నాయి. నీటి వనరులు చెడిపోవడానికి కారణాలు అన్వేషించవలసిన కార్పొరేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. జనార్దనరెడ్డి కాలనీ, ఉమ్మారెడ్డిగుంట, ప్రగతి నగర్, వేదాయపాళెంలలో పందుల స్వైర విహారం మూలంగా మెదడువాపు వ్యాధి విజృంభించే సూచనలున్నాయి. కొత్త కార్పొరేటర్లు ప్రజాసేవలో ఇంకా నిమగ్నమైన జాడ కన్పించడం లేదు. తక్షణం కార్పొరేషన్ సమావేశం పెట్టి విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఒక కార్యాచరణను కొత్త పాలకవర్గం చేపట్టాల్సి వుంది.

ముదనష్టపు రోడ్లు

4వ పేజీ కొరవ

వీధిలోనూ రోడ్డు దెబ్బతిని పోయింది. పెద్ద పోస్టాఫీసు రోడ్డులో నడవడానికి సాహసించాల్సిందే. గత పాలక వర్గాలు అన్నిచోట్ల సిమెంటు రోడ్లు వేశాయి. కాని వాటి ఆనవాళ్లే కానరావడం లేదు. ప్రజలు నడవను మంచి రోడ్లు వేయాల్సిన బాధ్యత పాలకులకు లేదా?

బానిసలు

4వ పేజీ కొరవ

బిజీగా వుంటున్నారు. వాస్తవానికి హోంగార్డులుగా యువతీ, యువకులను తీసుకోవాలి. కాని గతంలో స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్‌బిగా పనిచేసి రిటైర్ అయిన సింగ్‌కు హోంగార్డుగా ఉద్యోగమివ్వడంతో పాటు సెల్‌ఫోన్ కూడా ఇచ్చారు. స్పెషల్ బ్రాంచి ఆఫీసులో ఆయన పాత పోస్టులోనే పని చేస్తున్నారు. ఇదే తరహాలో పలువురు పదవీ విరమణ చేసిన పోలీసులు, హోంగార్డులై పోయారు. ఇక్కడ పనిచేయను నిరాకరిస్తే ఈ తాత్కాలిక వుద్యోగాల నుంచి ఎక్కడ పెరికి పేస్తారోననే భయంతో ఈ లోలోపలి వ్యవహారాలను హోంగార్డులు బయట పెట్టడం లేదు. ఎస్పీ ఈ వ్యవహారంలో దృష్టి సారించి పరిస్థితి చక్కదిద్దితే బాగుంటుంది.

గంగ వివరాలు

4వ పేజీ కొరవ

కారులలో అవగాహన కలుగ చేసేందుకు వర్క్‌షాపును ఏర్పాటు చేశారు. సమావేశంలో స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు సమాచారం పొందే హక్కును ప్రభుత్వం కల్పిస్తూ చట్టం రూపొందించిందని, ప్రభుత్వ శాఖలలో పారదర్శకత, జవాబుదారీతనం, బాధ్యతాయుత మైన పరిపాలన పెంపొందించడానికి ఇది దోహద పడుతుందన్నారు. ప్రజల నుంచి సమాచారం కోరుతూ విజ్ఞాపనలు వచ్చిన వెంటనే తగిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందజేయాలన్నారు. గడువు తేదీలోగా అందివ్వక పోయినట్లయితే తగిన కారణాలతో తెలియజెప్పాలన్నారు. లేకుంటే ఒక రోజు సమాచారం ఆలస్యానికి 250 నుంచి గరిష్టంగా 25వేల రూపాయల వరకు వుద్యోగులకు పెనాల్టీ విధిస్తామన్నారు. ప్రభుత్వం పేద వారికి ప్రసాదించిన సమాచార హక్కును గౌరవించాలని, చట్టాన్ని అమలు పరచడంలో సార్థకతను చేకూర్చాలని అధికారులను కోరారు. తెలుగుగంగ ప్రాజెక్ట్ నెల్లూరు యూనిట్‌కు ప్రత్యేక కార్యాలయంలోని పిఏ టూ స్పెషల్ కలెక్టర్ పౌర సమాచార అధికారి గాను, తెలుగుగంగ ప్రాజెక్ట్ వి.సెక్షన్ ఆఫీసు సూపరింటెండెంట్ పౌర సమాచార అధికారిగా వ్యవహరిస్తారని, అప్పిలేట్ అథారిటీగా తానుంటానని స్పెషల్ కలెక్టర్ వివరించారు.



నెల్లూరులోని మహిళా ఆపద్బాంధవ సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న సంస్థ అధ్యక్షురాలు సోమశిల రాజమ్మ

కార్మికుల కన్నెర్ర

4వ పేజీ కొరవ

కానే ఎమ్మెల్యే గాని ఆ ఛాయలకు రాలేదు. సాయంత్రం వారి ప్రతినిధులు ఆనం జయకుమార్‌రెడ్డి, చాట్ల నరసింహారావు, భానుశ్రీ వచ్చారు. కమిషనర్, కార్మికులతో మాట్లాడారు. సొసైటీ కార్మికులకు నాలుగు నెలల జీతం ఈ నెల 24తేది ఇచ్చి, రెగ్యులర్ కార్మికులకు నవంబరు 20 లేదా 25తేది ఇస్తామని ఒప్పించారు. ఇష్టం లేకున్నా మరో గత్యంతరం లేక కార్మికులు ఈ ఒప్పందాన్ని నిరసిస్తూనే కార్యాలయం నుంచి వెనుతిరిగారు. ఎన్నిక మూలంగా కార్పొరేషన్‌లో వసూళ్లు లేవని ప్రతినిత్యం 2లక్షల రూపాయలు కూడా రావడంలేదని కమిషనర్ చెబుతున్నారు. కార్పొరేషన్‌లో రకరకాల పన్నుల ద్వారా తొమ్మిది కోట్ల 25 లక్షల 31వేల రూపాయలు వసూలు కావాలి. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి జీతాలివ్వాలి. ఉద్యోగస్తులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదు. ఎల్‌ఐసి, ప్రావిడెంట్ ఫండ్ పద్దులో నిధులు స్వాహా అయిపోతున్నాయి. ఇవేగాక ఇంకా సవాలక్ష సమస్యలున్నాయి. ఐఎఎస్ అధికారి ఎవరైనా కమిషనర్‌గా నియమింపబడే వరకు కార్పొరేషన్ కార్యాలయంలో పరిస్థితి బాగుపడదు. అప్పటి వరకు ఇంతే!

నిషాలో త్రిష

9వ పేజీ కొరవ

చెడిపోతుందనీ అనుకోవడం వట్టి భ్రమ. అందుకే నేను కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తున్నా, కొన్నిట్లో డ్యాన్స్‌లు చేస్తున్నా తెలుగు, కన్నడ, తమిళ చిత్రాల్లో ఏ అవకాశం వచ్చినా చేస్తున్నా. కాల్‌షీట్స్‌లో తేడాలు రాకుండా, సమయం వృధా కాకుండా ఏ పాత్ర అయినా చెయ్యవలసిందే. నటికి ఈ పాత్ర, ఆ పాత్ర, ఇమేజ్ సింగినాదం అని లేనేలేవని మా అమ్మ చెప్పిన సూత్రాన్నే అనుసరిస్తున్నానని స్పష్టం చేసింది.



నెల్లూరులోని నారాయణ హాస్పిటల్ కొత్తూరులో నిర్వహించిన చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు

యోగానందం

9వ పేజీ కొరవ

యువతులకు ఎంతో మేలు చేస్తుందంది. యోగా వల్ల మనసు జమ్మున, శరీరం గమ్మున వుంటాయంది. అపరిచితుడు చిత్రం ద్వారా త్యాగరాయ కృతుల్లో గొప్పదనాన్ని గ్రహించానని చెబుతున్న సదా నిండైన భారతీయ నటిగా పేరు తెచ్చుకోవాలన్న కోరికను వ్యక్తం చేసింది.

పెళ్లి పెటాకులేనా?

9వ పేజీ కొరవ

నుంది. ఆమె జీవితానికి దగ్గరగా ఈ పాత్ర వుంటుందట. ఈ సినిమాలో ఓ నటి పాత్ర వుంది. ఈ నటి కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఎదురు దెబ్బలుతిని చివరకు ఐటమ్ బాంబ్‌గా ఇమేజ్‌ను పొందుతుంది. ఈ పాత్రనే పాయల్ పోషించనుంది. కార్పొరేట్ రంగంలోని చీకటి కోణాల్ని పాయల్ పాత్ర ద్వారా లోకానికి చాటనున్నట్లు భండార్కర్ ఇది వరకే ప్రకటించాడు. ఇదేగాక సుభాష్ ఘయ్ చిత్రం '36 చైనా టౌన్'లోనూ పాయల్ నటిస్తోంది.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

తండ్రి సంతోషిస్తాడు. అల్లరి పిడుగుగా పేరుగాంచిన గిరి తన పిడుగును, మానవత్వపు విలువలను మనిషి మనిషికి అందించేందుకు అనువుగా విలక్షణ పద్ధతిలో మలుచుకున్నందుకు గిరిని అభినందిస్తాడు తండ్రి.

నిత్య చైతన్యంతో పరుగులెత్తే గిరి పాత్రతో కూడిన కథను దర్శకుడు జయంత్ చీకటిని పొడుస్తున్న పొద్దులా చూపలేకపోయాడు. ఆ పాత్ర విలువలను సవ యువతకు అందేలా మేల్కొలుపలేకపోయాడు. ఎన్నో ఒడిదుడుకులతో అడ్డదిడ్డాలుగా నడిపాడు. తండ్రి గత చరిత్రకు ఎక్కువ నిడివి కేటాయించడం అనవసరం. విలన్ల విషయం కూడా అతిగా వుంది. మారదాయుధాలు రహస్యంగా చేరవేసుకోవటం, ఎరువుల కర్మీ, పంట నష్టాలు, రైతుల ఆక్రందనలు, ఆత్మహత్యలు, బ్యాంకుల దివాలాలు, ఖాతాదారుల గోడు ఇవన్నీ చాలా పాత విషయాలు. అసలు ఈ చిత్రంలో చూపవలసిన అవసరం లేదు. ఈ దృశ్యాలన్నీ విసుగెత్తిస్తాయి. ఆ తర్వాత శృంగారానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాడు. హీరోయిన్లు హీరోల వెంటబడటం, వారి పైనబడి అతిగా వారిని ముద్దాడటం, అర్ధనగ్నత, ఈ అసభ్య శృంగారంతో యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాడు దర్శకుడు.

మణిశర్మ కమ్మని సంగీతంతో పాటలన్నీ వినతగినవిగా వున్నాయి. పరుచూరి సోదరుల మాటలు కొన్ని చోట్ల బాగున్నాయి. కథా, కథనాలపై, కొత్త అంశాలపై, గిరి పాత్రపై దర్శకుడు శ్రద్ధ వహించని కారణంగా అల్లరి పిడుగు వెక్కిరింపుగా తయారైంది.

స్నేహ

9వ పేజీ కొరవ

కోసం తప్పడం లేదు. మనసును సమాధాన పర్చుకొని నటిస్తున్నానంది. ఆస్కార్ అవార్డు అందుకొన్న తార పరిస్థితే ఇలా వుంటే సామాన్య తారల పరిస్థితి ఏమిటి?

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (అక్టోబర్-21)

త్యాగాలకు ప్రతి రూపాలు మీరు
జాతి గుండెల్లో అమరులయ్యారు
మా కోసం మీరు చేశారు రక్తతర్పణం
మీ త్యాగానికి ఇవే మా అశ్రుతర్పణం



శ్రీ బి.శివధర్‌రెడ్డి
ఎస్పీ, నెల్లూరు

శ్రీ ఎన్.పి.దేవదానం
డిఎస్పీ, గూడూరు

శ్రీ పి.మురళీకృష్ణ
సర్కిల్ ఇన్స్‌పెక్టర్, వెంకటగిరి

శ్రీ కె.వేమారెడ్డి
ఎస్ఐ, వెంకటగిరి

... గూడూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ మరియు సిబ్బంది